



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 184 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 10 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 184 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 10 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి సర్కార్
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసే వరకు పోరు
- నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచారు
- నిరుద్యోగభృతి పేరుతో మరో వంచన
- కూటమి సర్కర్ వైఫల్యాలను ఎత్తిచేపేలా వైయస్ఆర్‌సీపీ నిరసనలు
- అన్ని వర్గాలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి
- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- పల్లెపల్లెలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు
- ప్రజల్లో పార్టీకి ఉన్న పట్టును చాటుకునేలా కార్యక్రమాలు
- ఉత్సాహంగా కార్యకర్తులు, నాయకులు పాల్గొనాలి: సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడిన పార్టీ రాష్ట్ర సమన్వయ కర్త సజ్జల రామకృష్ణారెడ్డి



**పెన్ పవర్ డెస్క్:** ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. యువత పోరు, పార్టీ ఆవిర్భావ దినోత్సాలపై ఆదివారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మొత్తం రూ.3900 కోట్ల మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్‌లో కేవలం రూ.2600 కోట్లు కేటాయించడం దుర్మార్గం.

వివరాలు 2లో..



## న్యూజిలాండ్‌పై ఘన విజయం..

### టీమ్‌ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ



వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** టీమ్‌ఇండియా అదరగొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత్ ఆరు బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76బీ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. విరాట్ కోహ్లీ (1) తీవ్ర నిరాశపర్చాడు. శ్రేయస్ అయ్యర్ (48బీ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (34బి), శుభ్‌మన్ గిల్ (31), అక్షర్ పటేల్ (29), హార్దిక్ పాండ్య (18), రవీంద్ర జడేజా (9బి) పరుగులు చేశారు.

## ప్రత్తిపాడు జనసేన నేతపై పవన్ సీరియస్..

# చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:** మహిళా దినోత్సవం రోజున ప్రత్తిపాడు లో జనసేన నేత చేసిన వీరంగంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. ప్రత్తిపాడు ఇంచార్జ్ పై చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. శనివారం రోజు ప్రత్తిపాడు జనసేన నాయకుడు తమ్మయ్య బాబు ప్రతిపాడు పీహెచ్‌సీ కి వెళ్లి హల్ చల్ చేశాడు. డ్యూటీ ఉన్న డాక్టర్ ని మహిళ అని చూడకుండా అవమానకరంగా మాట్లాడుతూ.. బీభత్సం సృష్టించాడు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్యే కోటంరెడ్డికి నారా లోకేశ్ అభినందనలు



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆదివారం అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. నియోజకవర్గంలో ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీధర్ రెడ్డి శ్రీకారం చుట్టారని మెచ్చుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే ఇదొక అరుదైన ఘట్టమని లోకేశ్ పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా వివరాలను ప్రజలతో పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. తోటి ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తిగా నిలిచారని నారా లోకేశ్ కొనియాడారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం
- మృతి చెందిన తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి
- కనిష్క్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కవిత

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, మూసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తెలిసిందే. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దాంతో తీగల

వివరాలు 2లో..



## మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన.. బీజేపీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** స్వచ్ఛ ఏఎ లో భాగంగా ప్రభుత్వం పలుచోట్ల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాంట్లను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కాపవరం శివారులోనూ ప్లాంట్ నిర్మాణం కోసం కసరత్తులు జరుగుతున్నాయి. అయితే కాపవరం జిల్లా షరిషత్‌కు సంబంధించి 12 ఎకరాలు, జలభద్రపురం ఏపీ ఇండస్ట్రియల్‌కు సంబంధించి 34 ఎకరాల భూములు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా

వివరాలు 2లో..



## నాటో నుంచి అమెరికా వైదొలగాలి

- నాటో భవిష్యత్తుపై మస్క్ కీలక వ్యాఖ్యలు
- యూరోప్ రక్షణకు అమెరికా నిధులు సమంజసం కాదన్న మస్క్.
- నాటో నిధులపై గతంలో ఆందోళన వ్యక్తం చేసిన ట్రంప్.



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, ఉత్తర అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ నుంచి అమెరికా వైదొలగాలని సూచించారు. ప్రభుత్వ సామర్థ్య విభాగం సహ ఛైర్మన్‌గా ఉన్న మస్క్, అమెరికా నాటో నుంచి తక్షణమే నిష్క్రమించాలనే ఒక సోషల్ మీడియా పోస్ట్‌కు స్పందిస్తూ

వివరాలు 2లో..

## మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన తెదేపా

**పెన్ పవర్ డెస్క్:** తెదేపాలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విష యంలో ఉత్కంఠకు తెరప డింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ను ప్రకటిం చారు. కావలి గ్రీష్మ( ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు(బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్



వివరాలు 2లో..

## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో భానుడు భగభగమంటున్నాడు. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో

వివరాలు 2లో..

## ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన ఉప రాష్ట్రపతి... పరామర్శించిన ప్రధాని మోదీ



**పెన్ పవర్ డెస్క్:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్ లో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ నేడు ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించారు. చికిత్స పొందుతున్న జగదీప్ ధంకర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని, ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. కాగా, 73 ఏళ్ల జగదీప్ ధంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. ఎయిమ్స్ కార్టియాలజీ విభాగం ఆయనకు క్రిటికల్ కేర్ యూనిట్ లో చికిత్స అందిస్తోంది.

- ఢిల్లీ ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్లో ధంకర్ కు చికిత్స
- ఉప రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం
- త్వరగా కోలుకోవాలంటూ మోదీ స్పందన

## ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

- గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



**పెన్ పవర్ డెస్క్:** ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

## ఎడిటర్ వ్యూ

## పదవులన్నీ ఇక వారికే.. పనిచేసిన వారికి తర్వాతేనా?

రెండు తెలుగు రాష్ట్రాలను వారసత్వ రాజకీయాలే శాసిస్తున్నాయి. కుటుంబ రాజకీయాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల్లోనే ఇది ఎక్కువగా ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి ఇది కొద్దిగా దూరమయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు మాత్రం వారసత్వ రాజకీయాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారిదే హవా నడుస్తుంది. వారికే పార్టీ పగ్గాలయినా.. ప్రభుత్వ పదవులయినా.. పార్టీ జెండా మోసిన వారిని కాకుండా కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ తప్పదు. వారు లేకుంటే నాయకత్వం లేదు. వారి వల్లనే పార్టీ నిర్మాణం దగ్గర నుంచి అవసరమైన అన్ని పనులు జరుగుతుండటంతో వారిని విస్మరించి, కాదని వేరే ఏమీ చేయలేని పరిస్థితి పార్టీ అధినేతలది.

**తెలంగాణలోనూ...**

తెలంగాణలో బీఆర్ఎస్ ఫక్తు కుటుంబ పార్టీగా ముద్ర పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. మేనల్లుడు హరీశ్ రావు మంత్రిగా ఉన్నారు. కుమార్తె కల్వకుంట్ల కవిత రాజ్యసభ, పార్లమెంటు లేదంటే ఎమ్మెల్సీగానో పదవులు పొందారు. ఇక కేసీఆర్ సోదరుడు మేనల్లుడు సంతోష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఇలా అందరూ వాళ్లే. ఇదే పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమయిందన్న విశ్లేషణలు వినపడ్డాయి. అయినా అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఆ నలుగురే పార్టీని నడుపుతన్నారు. అంతకు మించి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల నిధులున్న పార్టీ బాధ్యతలను వేరే వారికి అప్పగించే సాహసాన్ని గులాబీ బాస్ చేయరనే చెప్పాలి.

**టీడీపీ, వైసీపీలోనూ...**

ఇక తెలుగుదేశం పార్టీలో కూడా ఏపీలో ఫక్తు వారసత్వ రాజకీయాలను నడుపుతుంది. మొన్నటి ఎన్నికల్లో ఐదు టిక్కెట్లు ఆ కుటుంబానికే దక్కాయి. చంద్రబాబు, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురంద్రీశ్వరి, శ్రీభరత్ లు టిక్కెట్లు పొంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మంత్రి వర్గంలోనూ నారా కుటుంబం నుంచి ఇద్దరున్నారు. పార్టీ పదవులను కూడా వారిద్దరే చూసుకుంటున్నారు. దీంతో ఒక కుటుంబం చేతిలోనే పార్టీ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాగే విపక్ష నేత వైసీపీ అధినేతజగన్ కూడా అదే తరహా రాజకీయాల నుంచి వచ్చారు. తండ్రి వైఎస్ వారసత్వరాజకీయాలను అందుకుని సొంత పార్టీ పెట్టుకున్నారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్ పనిచేస్తున్నారు. ఇక అధికారంలో ఉన్నప్పుడు జగన్ బంధువులు అనేక మంది టిక్కెట్లు పొందారు. పదవులు సాధించుకున్నారు. ఇలా ఈ రెండు పార్టీలూ వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసినట్లే కనపడుతుంది.

**జనసేనలోనూ...**

ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయినా వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటారని భావిస్తే, ఆయన కూడా తనకుటుంబానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న కామెంట్స్ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. నాదెండ్ల భాస్కర్ రావు వారసత్వాన్ని రాజకీయంగా ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ అందిపుచ్చుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పోస్టుకు నాగబాబు నామినేషన్ వేయడంతో కొణిదల కుటుంబంలో మూడో వ్యక్తి పదవి పొందేందుకు రెడీ అయినట్లే. పార్టీ కోసం కష్టపడ్డారన్న పేరు మీద నాగబాబును ఎంపిక చేయడంతో మరోసారి వారసత్వ రాజకీయాలు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. చిరంజీవి ఇప్పటికే కేంద్ర మంత్రిగా పనిచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో నాగబాబు కూడా మంత్రి అయితే ఒకే కుటుంబం నుంచి కేబినెట్ లో ఇద్దరు ఉన్నట్లే అనుకోవాలి. వారసులకు తప్ప పోస్టుల ప్రాధాన్యత మరెవ్వరికీ లేదన్నది వాస్తవం.

# 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- మొదటి పేజి తరువాయి

అంటే విద్యార్థుల సంఖ్యను కూడా కుదించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయిదు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టడం రాక్షసత్వం. ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్ళగొడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం చూస్తోంది. పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఆనాడు మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చారు. నిరుపేద ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటీస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో నాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు సర్కార్ 2014-19 మధ్యలో ఈ పథకాన్నికి తిలోదకాలు ఇచ్చింది. ఉద్దేశపూర్వకంగా బకాయిలు పెట్టి, కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను ఇబ్బందుల పాలు చేసింది. వైయస్ఆర్ బాటలో మరో రెండడుగులు ముందుకు వేసిన వైయస్ జగన్ గారు 93 శాతం మంది విద్యార్థులకు మేలు చేసేలా ఈ పథకాన్ని విస్తరింపచేశారు. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబు కూటమి సర్కార్ ఈ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోంది.

**నిరుద్యోగులను అడుగడుగునా వంచిస్తోంది**

కూటమి ప్రభుత్వంపై యువతలోనూ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారు. ఇరవై లక్షల ఉద్యోగాలు లేదా ప్రతినెలా మూడు వేల రూపాయల చొప్పున నిరుద్యోగభృతి చెల్లిస్తానంటూ ఇచ్చిన హామీ ఏమయ్యింది? ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7200 కోట్లు అవసరం. కానీ గత బడ్జెట్ లో దీనికి కేటాయింపులు లేవు. ఈ ఏడాది బడ్జెట్ లోనూ పైసా కూడా కేటాయించలేదు.

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటుపరంకు కుట్ర**

ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేరసేందుకు వైయస్ఆర్‌సీపీ హయాంలో పదిహేడు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు. ఇందులో అయిదు కాలేజీల నిర్మాణం పూర్తయ్యి, తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిల్లో నిర్మాణపనులు పూర్తిచేసి, తరగతులను ప్రారంభించాల్సి ఉంది. కానీ వాటిని కూడా ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్రప్రభుత్వమే లేఖ రాయడం దుర్మార్గం. 2019లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎనిమిది వేల కోట్ల రూపాయలకు పైగా నిధులతో ఒకేసారి పదిహేడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టింది. వీటిల్లో విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కాలేజీలుల 2023లో ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా అదనంగా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2019 వరకు రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో కేవలం 11 వైద్య కాలేజీలే ఉండేవి. వందేళ్ళ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టిన ఘనత వైయస్ జగన్ గారికే దక్కుతుంది. అయితే కొత్త మెడికల్ కాలేజీలను, వాటిద్వారా వచ్చే సీట్లను కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోంది. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వం విధానాలపై పోరాడాలి. అందుకోసం తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్‌సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలి. అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యవతతో కలిసి వైయస్సార్సీపీ శ్రేణులు ప్రదర్శన, ధర్నా కార్యక్రమం చేపట్టాలి. అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల స్థాయి నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలి.

**వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలు**

ఈనెల 12వ తేదీ వైయస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం. రాష్ట్రంలోని వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలి. ప్రతి పల్లెలోనూ పార్టీ జెండాలను ఎగురవేయాలి. ప్రజల్లో వైయస్ఆర్‌సీపీకి ఉన్న బలాన్ని చాటుకోవాలి. పార్టీ పట్ల సానుభూతితో ఉన్న శ్రేణులను ఆవిర్భావ వేడుకల్లో భాగస్వాములను చేయాలి. ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణను నిలబెట్టుకుంటూ, రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటామనే భరోసాను కల్పించాలి. మండలస్థాయి కమిటీల ఏర్పాటుకు కూడా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు వెంటనే చర్యలు తీసుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.

## ప్రత్తిపాడు జనసేన నేతపై పవన్ సీరియస్.. చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచన

- మొదటి పేజి తరువాయి

ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేయాలని మహిళా డాక్టర్ తో పాటు పలువురు సిబ్బందిని తమ్మయ్య బాబు హెచ్చరించారు. దీనికి సంబంధించిన వీడియో కాస్త నెట్టింట చక్కర్లు కొట్టడంతో జనసేన నేత తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మహిళ దినోత్సవం రోజు డ్యూటీలో ఉన్న మహిళా డాక్టర్ పై నోరు పారేసుకోవడం ఏంటని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్ చేశారు. దీనిపై జనసేన అధిష్టానం స్పందిస్తూ.. ప్రత్తిపాడు జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన వ్యవహార శైలి పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తమ్మయ్య బాబుపై చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులకి సూచించారు. అంతేగాక ప్రత్తిపాడు పీహెచ్‌సీ వైద్యురాలు డా. శ్వేత పట్ల జనసేన ఇన్చార్జి తీరుపై విచారించి తక్షణమే నివేదిక ఇవ్వాలని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడికి ఆదేశాలు జారీ చేశారు.

## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!

- మొదటి పేజి తరువాయి

జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ లో రేపు పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తాజాగా వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, మారేడుమిల్లి, నెల్లిపాక, వైరామవరం మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే.. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, గుమ్మ లక్ష్మీపురం, జియ్యమ్మవలస, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాల్లోనూ, ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వడగాలులు తీవ్ర ప్రభావం చూపుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు పగటి పూట బయటకు రావొద్దని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన.. బీజేపీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ భూములను శనివారం మంత్రి నారాయణ పరిశీలించారు. ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను స్థానిక ఎమ్మార్వో సత్యకృష్ణ, రాజమండ్రి మున్సిపల్ ఈఈ-2 మాధవిని అడిగి తెలుసుకున్నారు అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ప్లాంట్‌ను స్థానిక బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మంత్రి నారాయణ పర్యటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నేతలకు సమాచారం ఇవ్వకుండా ప్రతిపాదనలు పంపారని, బలభద్రపురం-కాపవరం గ్రామాల్లో వద్దని అంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని సూచిస్తున్నారు. మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన దురదృష్టకరమన్నారు. అవసరమైతే ప్రజల తరపున పోరాటం చేస్తామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- మొదటి పేజి తరువాయి

కృష్ణారెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కనిష్క్ రెడ్డి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు, కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## న్యూజిలాండ్‌పై ఘన విజయం.. టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ

- మొదటి పేజి తరువాయి




భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఇది మూడోసారి. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలవగా.. 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (63), మైకేల్ బ్రాస్‌వెల్ (53బి) రాణించారు. రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34), ఫర్వాలేదనిపించారు. విల్ యంగ్ (15), కేన్ విలియమ్సన్ (11), టామ్ లేథమ్ (14), మిచెల్ శాంట్నర్ (8) పరుగులు చేశారు. నాథన్ స్మిత్ 0 (1) నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 2, వరుణ్ చక్రవర్తి 2, రవీంద్ర జడేజా, షమి చెరో వికెట్ పడగొట్టారు.

## నాటో నుంచి అమెరికా వైదొలగాలి

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలు చేశారు. యూరోప్ రక్షణ కోసం అమెరికా నిధులు చెల్లించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. మార్చి 2న కూడా మస్క్ ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాటో, ఐక్యరాజ్యసమితి నుంచి అమెరికా వైదొలగాలని కోరుతూ సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ తో ఆయన ఏకీభవించారు. 32 సభ్య దేశాలు కలిగిన నాటో తన 76వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం నాటో విషయంలో గతంలో పలుమార్లు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. జీడీపీలో కొంత శాతం రక్షణ కోసం ఖర్చు చేసే సభ్య దేశాలకు మద్దతు ఇచ్చే విధంగా అమెరికా తన విధానాలను రూపొందించుకోవాలని ఆయన అన్నారు. నిధులు చెల్లించని దేశాలను తాము రక్షించబోమని ట్రంప్ స్పష్టం చేశారు. కాగా, 2023 చట్టం ప్రకారం, సెనేట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ లేకుండా అధ్యక్షుడు ఏకపక్షంగా నాటో నుండి వైదొలగడానికి వీలు లేదు.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు.

## మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన తెదేపా

- మొదటి పేజి తరువాయి

గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యే కోటాలో మొత్తం ఐదు స్థానాలకు ఎన్నిక జరగనుండగా.. ఒక స్థానాన్ని ఇప్పటికే మిత్రపక్షం జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున కొణిదెల నాగబాబు నామినేషన్ కూడా వేశారు. మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థుల ఎంపికకు చంద్రబాబు కసరత్తు చేస్తున్న క్రమంలో.. భాజపాకు ఒక స్థానం కేటాయించాలని ఆ పార్టీ పెద్దలు రంగంలోకి దిగారు. తెలుగుదేశం నుంచి ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా భాజపాకు ఒక స్థానం కేటాయిస్తూ తెదేపా నిర్ణయం తీసుకుంది. ఈసారి భాజపాకు ఒక సీటు ఇచ్చినందున సర్దుబాటు చేయలేకపోతున్నామని, 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడుతున్నందున అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు సర్ది చెబుతున్నారు. ఈ మేరకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్‌కు అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్టు సమాచారం.

# నేడు జిల్లా, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ నిర్వహణ



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 9 :** నేడు జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కార్యక్రమం జరగనుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జారీ చేసిన ఒక ప్రకటనలో ఆయన వివరించారు. ఎంఎల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించ బడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, అర్జీదారులు తమ దగ్గరలో గల మండల కేంద్రాల్లో లేదా జిల్లా ప్రధాన కేంద్రంలో జరిగే పీజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరై తమ విజ్ఞప్తులను అందించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## నియోజకవర్గం లోపలు కార్యక్రమాల్లో
## పాల్గొన్న :ఎమ్మెల్యే వంశీ కృష్ణ







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 9**: దక్షిణాన నియోజకవర్గాల శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పూర్ణా మార్కెట్ వద్ద గల శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో అయన పాల్గొని భక్తులకు అమ్మవారి ప్రసాదాలను పంపినిచేసారు.టిడిపి సౌత్ ఇన్చార్జి సుధాకర్ ఆలయ ఈవో,స్థానికకార్పొరేటర్ ,పాల్గొన్నారు.అనంతరం 33 వార్డులో శ్రీ శ్రీ శ్రీ నీలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగాఆదివారం మహా అన్న సమారాధన లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో, ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు . కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి . పాల్గొన్నారు.

కేజీహెచ్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలో రాష్ట్ర మంత్రి అనిత తొ కలసి అయన పాల్గొన్నారు.

ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో హెూంశాఖ మంత్రి అనిత. మాట్లాడుతూ ప్రతి మహిళలు సమాజంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రతి మహిళ రేపటి సమాజ అభివృద్ధికి పునాది అని కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు బాబ్జి ఇన్చార్జ్ సుధాకర్ కేజీహెచ్ సూపర్డెంట్ ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అన్నసమారాధన కార్యక్రమాలు మొదలుపెట్టి వేటికి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా లయన్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే,నగర పోలీస్ కమిషనర్ పాల్గొని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో 45 మంది రక్తదాతలు రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివేకానంద సంస్థ చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సంస్థ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో రక్తం కొరత చాలా ఉందని,రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన సంస్థ వారిని,రక్తదాతలందరినీ అయన అభినందించారు, వృద్ధాశ్రమంలో వృద్ధులను సొంత తల్లిదండ్రుల వలె సంరక్షిస్తూ, గొప్ప గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వివేకానంద సంస్థకు ఆయన సలహాలు సూచనలను అందించారు.పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న 10 వ తరగతి విద్యార్థులకు ప్లాంకులను, పెన్నుల సెట్స్ అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.రమణ మూర్తి ప్రముఖ సంఘ సేవకులు హనుమంతరావు. ద్రోణం రాజు శ్రీవత్సవ.39 వ వార్డు కార్పొరేటర్ సాధిక్, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి యం ఏ జహీర్ అహ్మద్. కందుల. నాగరాజు,వేణుగోపాల్. సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# గంటా... ఎందుకీ తపన..?

"గంటా" ఈ యాతన,తపన అప్పుడు ఏమయింది !

టీడీపీకి అప్పుడు'గంటా' దూరం - ఇప్పుడు గంటా ని దూరం పెట్టిన అధిష్టానం

తరచూ మీడియా ముందుకు వస్తూ... పత్రికలలో కనిపిస్తూ నేనున్నానంటూన్న"గంటా "









**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 9:** బళ్ళు వాడలు వాడలు బళ్ళు అవుతాయన్న నానుడికి దగ్గర పోలికగా భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ కు చెందుతుంది.

తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీ యొక్క యోగ క్షేమాలు పట్టించుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరించి, పార్టీ వీడుతారన్న సంకేతాలతో సంచలనాలు సృష్టించిన అప్పటి ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్. తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గాలు మారుతూ తనదైన శైలిలో ఆఖరి నిమిషంలో భీమిలి సీటు కైవసం చేసుకుని ఓటమినెరుగని గంటా శ్రీనివాస్, టిడిపి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పదవిని చేపట్టి, గత ఎన్నికలలో ఉత్తర నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికైన గంటా తెలుగుదేశం పార్టీ పలు కష్టాలను చవిచూస్తున్న సమయంలో ఆయన పార్టీ నీ ఆదుకుంటారు అనుకున్న గంటా శ్రీనివాసరావు పార్టీ వైకిరిపై తటస్థ ధోరణి అవలంబించడం పార్టీ అధిష్టానం ఆయన పై సీరియస్ గానే ఉన్నారు. టిడిపి ని వీడుతారా! లేక అదే సామాజిక వర్గానికి చెందిన జనసేన పార్టీలో చేరుతారా! లేదా వైసిపి చెంతకు చేరుతారా ! అన్న రాజకీయ చదరంగం లో పలు ఎత్తులు వేసి కడకు టిడిపితోనే కొనసాగారు . ఇదిలా ఉండగా మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అధిష్టానం ఆయనకు టిక్కెట్ ఇచ్చే సమయంలో చివరి నిమిషం వరకు సస్పెన్స్ కొనసాగించారు. దీనికి ప్రధాన కారణం పార్టీ కష్టకాలంలో కనీసం కార్యకర్తలకు గానీ పార్టీ గానీ అందుబాటులో లేకపోవడం.టిడిపిలో విద్యాశాఖ మంత్రిగా ఉన్నత పదవి అధిరోహించి పార్టీ కష్ట కాలంలో పార్టీపై కన్నెత్తి చూడకపోవడంతో విమర్శలను ఎదుర్కొన్నారు. కానీ ఇవేమీ ఆయనకు కొత్త కాదు. ఆఖరి నిమిషం వరకు టికెట్ ఇస్తారా లేదా అనే సందిగ్ధంలో ఉన్న ప్రజలకు ప్రజలకు టిడిపి భీమిలి ఎమ్మెల్యే సీటు కేటాయించడంతో సస్పెన్స్ కి తెరపడింది. ఇదిలా ఉండగా మంత్రివర్గ విస్తరణలో పార్టీ అధిష్టానం గంట వైపు చూడకపోవడం సీనియార్టీని గుర్తించకపోవడం టిడిపి కష్టకాలంలో ఆదుకోలేదన్న ప్రధాన విమర్శలను ఆయన కు మంత్రి పదవిని కట్టబెట్టడంలో కూడా పార్టీ ఆయనను దూరం చేసింది. ప్రస్తుతం భీమిలి శాసనసభ్యులుగా ఉన్న ఆయన ప్రతిరోజు ఏదో సందర్భంలో మీడియా ద్వారా తెరపైకి వస్తూ నేనున్నానంటూ కనిపించేందుకు పడుతున్న తపన యాతన చూసిన ప్రజలు ఆయన అప్పుడు అలా చేశారు పార్టీ ఇప్పుడు దూరం పెట్టింది అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# ఆగని ఖైదీల మరణాలు

**మానసిక ఒత్తిడి తో చనిపోతున్నారా.లేదా సరైన సౌకర్యాలు లేక చనిపోతున్నారా..? లేదా వైద్యం అందక చనిపోతున్నారా..?**

**ప్రశ్నించనీ ప్రజా నాయకులు**

**ఖైదిల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్న జైల్ అధికారులు**

**బీసీవై పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి కిల్లో రాజన్ (రైతు సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)**



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09**.అల్లూరి జిల్లా జీ.మడు గుల మండలం.ఇటీవల కాలంలో 2నెలల వ్యవధిలో నలుగురు గిరిజన ఖైదీలు మరణించారు.వరస మరణాల గల కారణాలు తెలియ రావడం లేదు ఇది ముమ్మాటికీ జైల్ అధికారుల నిర్లక్ష్యమే అనీ భావిస్తున్నాము ప్రజా ప్రతినిధులు మానవ హక్కుల సంఘాలు స్పందించకపోవడం భాదకరం గిరిజన ఖైదీలు చనిపోతున్న కారణాలను గిరిజన నాయకులు తెలుసుకోవాలి జైల్ పర్యవేక్షణ చేసి ఎందుకు చనిపోతున్నారు నిర్ధారణ చెయ్యాలి వివిధ కేసులలో ముద్దాయి అయి రిమాండ్ లో ఉంటు మానసిక ఒత్తిడి తో చనిపోతున్నారా.లేదా సరైన సౌకర్యాలు లేక చనిపోతున్నారా..? లేదా వైద్యం అందక చనిపోతున్నారా..? అర్థం కావటం లేదు ప్రభుత్వం వారు చొరవ తీసుకుని న్యాయ శాఖ వారు స్పందించాలి ఈ రోజు అనగా 7/03/25 గోల్లోరి కేశ్వరావు %బా/శీ% సోమ దమ్ముకులడి గ్రామం బాబుసాల పంచాయతి ముంచంగి పుట్టు మండలానికి చెందిన వ్యక్తి విశాఖపట్నం సెంట్రెల్ జైల్ లోమరణించడం జరిగింది ఇలా ఎంతో మంది గిరిజనులు జైల్ లోనే చనిపోతున్న గిరిజన నాయకులు కనీసం స్పందించక పోవడం విడ్డూరం గిరిజనులు అనేక మంది యువకులు అక్రమ కేసుల్లో బలై జీవితాలు నాశనమై పోతున్నాయి ప్రాణాలు కూడా పోతున్నాయి దీనికి పరిస్కారం మార్గం లేదా..? అని బాధిత కుటుంబాల తరపున ప్రశ్నిస్తున్నాము ..?తక్షణమే ప్రభుత్వం వారు స్పందించి జైలు శాఖ వారు తరపున బాధిత కుటుంబాలకి నష్ట పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేస్తున్నాము ఈ జైలు లో వరుస మరణాల పై జైలు సూపర్ డెంట్ బాధ్యత వహించాలి ఈ విషయమై
ఎస్.టి కమిషన్ కి మరియు మానవ హక్కుల సంఘానికి పిర్యాదు చేస్తామని తెలియ జేశారు

# ఆదివాసీ గిరిజన సంఘుని విమర్శించే నైతిక హక్కు రాజూబాబుకి లేదు

- రొబ్బి శంకరరావు వద్ద లక్షల రూపాయలు దండుకున్న రాజబాబు ఆదివాసీ గిరిజన సంఘం
- ఆదివాసి గిరిజన సంఘం
- ఎస్ ధర్మన్నపడాల్
- జిల్లా అధ్యక్షుడు.




**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా ఆదివాసీ హక్కులు,చట్టాలు పరిరక్షణకు అనునిత్యం కృషి చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘాన్ని విమర్శించే నైతికహక్కు మొటడం రాజబాబుకు లేదని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ధర్మన్నపడాల్ పొద్దు బాలదేవ్ జిల్లా నాయకులు కొర్రా నర్సయ్య చిట్టిబాబు తీవ్రంగా విమర్శించారు.

ఆదివాసి ఉద్యమాన్ని నిర్మించడంలోనూ, రక్షించడంలోనూ అగ్ర భాగంలో ఉన్న ఆదివాసీ గిరిజన సంఘం ఆదివాసీ ఉద్యమాన్ని జీర్ణించుకోలేని ఆదివాసి భారతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టడం రాజబాబు చేసిన విమర్శలను ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోంది.

నాడు ప్రజా సంఘాలతో ఏర్పడిన ఆదివాసీ జేఏసీ ఉద్యమాన్ని బిజెపి పార్టీకి తాకట్టు పెట్టి డబ్బులు దండుకున్నాడని నేడు ఆదివాసీ ఉద్యమాన్ని భారతీయ ఆదివాసి పార్టీకి తాకట్టు పెట్టి అరకు ఎంపీ టికెట్,లక్షలాది రూపాయల డబ్బులను తెచ్చుకొని సొంతనికి వాడుకున్నాడని రొబ్బీ శంకర్రావుకి వ్యతిరేకం ఏర్పడిన ఆదివాసీ జె.ఏ.సి ఉద్యమాన్ని రొబ్బి శంకర్రావు

కే తాకట్టు పెట్టిన రాజబాబు ఎంత సొమ్ము దండుకున్నాడో ఆదివాసీ సమాజానికి తెలిసిందే.అందుకే రొబ్బిశంకర్రావు నేడు ఏజెన్సీలో బలమైన వ్యక్తిగా అవతరించాడని అన్నారు.

ఆదివాసీ గిరిజన సంఘం

ఏ రాజకీయ పార్టీ కి అనుబంధం కాదాని,గిరిజన సంఘంలో ఏ పార్టీకి చెందిన వ్యక్తికైనా సభ్యత్వం ఇస్తామని అన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం యొక్క నియమ నిబంధనలు తెలుసుకోకుండా చౌకబారు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.భవిష్యత్ రాజబాబు వైఖరి మారకపోతే లీగల్ నోటీసులు పంపిస్తామని అన్నారు.చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ ఆదివాసీ ఉద్యమ సంఘాలపై విమర్శలను ఖండించాలని ఆదివాసీ ప్రజా సంఘాలకు ఆదివాసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం కాఫీ ధర.

- ఈ సంవత్సరం చాలా
- తక్కువ దిగుబడితో కాఫీ పంటలు ఆందోళన చెందుతున్న కాఫీ రైతులు



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా కాఫీ పార్చ్మెంటు ధర 540, చెర్రీ 300 రూపాయలు నుండి పైబడే కొనుగోలు జరిగింది.

జిసిసి పర్చ్యూమెంట్ 400 రూపాయలు చెర్రి 250 రూపాయలు ప్రకటించిన తర్వాత ప్రైవేట్ వాళ్ళు మరీ దూకుడు పెంచారూ ప్రభుత్వం ముందుగానే సేకరించకపోతే కాఫీ రైతులు నష్టపోతారు

ప్రైవేటు దళారులను నిర్మూలన చేయడంలో ప్రభుత్వం,విఫలం కాటాల్లో మోసా%శీ% పై చర్య తీసుకోవాలి.

అంతర్జాతీయ మార్కెట్లో కాఫీ రేటు చాలా ఎక్కువగా ఉంది. బ్రెజిల్ లో కాఫీ దిగుబడులు పడిపోవడంతో మన రాష్ట్రంలో కాఫీ ధర విపరీతంగా పెరిగింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో చూసినప్పుడు ఒకేసారి నవంబర్ డిసెంబర్ నెలలోనే (420నుండి 460)కు వెళ్ళింది. జనవరి ఫిబ్రవరిలలో (520 నుండి 540) వరకు వెళ్ళింది. శివరాత్రి లో ఆ రేటు కాస్త పూర్తిగా తగ్గింది.అప్పటికే కాఫీ రైతులందరూ కాఫీలు అమ్మేశారు.(ఐ.టీ.డీ.ఏ,జి.సి.సి)ఈ రకమైన రేట్లు ప్రకటించింది. కిలో పండు కాఫీని 44 రూపాయలు చేసి ఎనిమిది రూపాయలు బోనస్ ప్రకటించింది.మొత్తం 52 రూపాయలు కిలో కాఫీ పండుకు ధర ప్రకటించింది. దాన్ని పార్చ్మెంట్ రూపంలో చూసుకున్నప్పుడు ఆరు కేజీలు ఒక కేజీ పర్చ్యూమెంట్ వస్తుంది.52 రూపాయలు ఇంటూ ఆరు వేసుకున్నప్పుడు 312 రూపాయలు వస్తుంది. అదే ప్రైవేట్ వాళ్ళ కిలో కాఫీ పండు రేటు 60 రూపాయలు ప్రకటించారు,బోనస్ 30 రూపాయలు చేసి మొత్తం 90 రూపాయలకి కిలో కాఫీ పండు వచ్చింది.అది పర్చ్యూమెంట్ లెక్క చూసుకున్నప్పుడు 540 రూపాయలు గిట్టుబాటు వచ్చింది.జిసిసి పార్చ్మెంట్ తేమశాతం 10 నుంచి 12 శాతం ఉండాలి అని చెప్పింది. దాన్ని ప్రవేట్ వాళ్ళ ఉపయోగించుకొని పర్చ్యూమెంట్ ఐదు పాయింట్ ఆరు లేదా ఆరు శాతం ఉండాలని రైతుల నుండి కొనుగోలు చేశాడు.దాంతో రైతులందరూ 5.6% ఆరేస్తే మేము పూర్తిగా నష్టపోతామని 10,12 శాతం ఉన్న పర్చ్యూమెంట్ కాఫీని ని అమ్మడం ప్రారంభించారు. జి.సి.సి పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన చేయటంలో జి.సి.సి లోపం ఉన్నది.దానిపై పునరా ఆలోచన చేసి భవిష్యత్తులో రైతులని అవగాహన కల్పించాలని కోరుతున్నారూ

జీసీసీ మరియు ఐ.టి.డి.ఏ నేటికీ ఏ ధరైతే ఉందో అది నిర్ధారించి కాఫీ ఇచ్చిన రైతులకు బోనస్ వెంటనే ప్రకటించాలి.కాఫీ ప్రోత్సకా నిధులు 5.19 కోట్లు బకాయిలు తక్షణమే చెల్లించాలి.ఎకరానికి కేటాయిస్తున్న ప్రోత్సహిక నిధులు 50వేలకు పెంచాలి.

కాఫీ తోటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

కాఫీ బోర్డు ఏవైతే కాఫీ రైతులకు అందిస్తున్న ప్రోత్సకాలు ఉన్నాయో అవి నేరుగా కాఫీ రైతులకి అందించవలసిందిగా కోరుతున్నారు

ఇప్పటివరకు ఉన్న కాఫీ ప్రోత్సకాలు 2014 నుండి నేటి వరకు ఉన్న 60 కోట్ల బకాయి తక్షణమే చెల్లించాలని ఆదివాసి గిరిజన కాఫీ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది.

# ఆదివాసిప్రాంతాల్లోసర్వాధికారాలు ఆదివాసీలకే ఉండాలి.





- రాజ్యంగం కల్పించిన గిరిజన చట్టాలు,హక్కులుసమర్థవంతంగా అమలుచేయాలి.
- దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు సమిరెడ్డి మాణిక్యం .

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 9:** చింతపల్లి మండలం పెంటపాడు ఐ.టీ.ఐ. మైదానంలో రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ చెండా కేశ్వరరావు అధ్యక్షతన ముందుగా అంతర్జాతీయ మహిళా మహిళా దినోత్సవం సందర్భంగా విచ్చేసిన మహిళ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది షెడ్యుల్డ్ ప్రాంతాల్లో సర్వాధికారాలు ఆదివాసీలకే ఉండాలని అన్నారు. శనివారం ఆర్ (డిఈవో) సమావేశం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర కమిటీ సభ్యుడు సమ్మిరెడ్డి మాణిక్యం మాట్లాడుతూ రాజ్యంగంలో ఆదివాసీల సం క్షేమం, అభివృద్ధి కోసం ఐదు. ఆరు షెడ్యుల్ పొందుపర్చడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ గిరిజన ప్రాంతాలు ఐదో షెడ్యుల్డ్ పరిధిలోకి వస్తాయన్నారు. ఆదివాసీల కోసం రాజ్యంగం కల్పించిన ప్రత్యేక హక్కులు. చట్టాలు షెడ్యుల్డ్ ప్రాంతాల్లో పాలకులు, అధికారులు సమర్ధవంతంగా అమలు చేయాల న్నారు. ప్రధానంగా భూబదలాయింపు 1/70 చట్టం గిరిజన ప్రాంతంలో సమర్ధవంతంగా అమలుకావ దంలేదన్నారు. షెడ్యుల్డ్ ప్రాంతాల్లో భూములపై సర్వాధికారాలు, ఆదివాసీలకు మాత్రమే ఉంటాయని ఈచట్టం చెబుతుందన్నారు. సమతా తీర్పు ఆదివాసేతర సంస్థలకు సైతం గిరిజన ప్రాంత భూముల షెడ్యుల్డ్ ఆధారంగానే జీవో నంబరు-3 అమలులోకి వచ్చిందన్నారు. అయితే జీవోను దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేయడం బాధకరమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జీవో నంబరు-3 పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీలకు షెడ్యుల్డ్ ప్రాంతాల్లో స్వపరిపాలన ఉండాల న్నారు. ఆదివాసీ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో దండకారణ్య ఉద్యోగుల సమితి పని స్తుందన్నారు. గిరిజన ప్రాంత ప్రజలను ఆదివాసీ గ్రామాలనుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. ఈచర్యలను అడ్డుకుంటామని, ప్రభుత్వాలకు ఆదివాసీలపై చిత్తశుద్ధి ఉంటే గిరిజన ప్రాంతంలో ఆదివాసీ చట్టాలకు విఘాతం కలగకుండగా పరిశ్రమలు నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర సలహాదారుడు మాట్లాడుతూ దండకారణ్య విమోచన సమితి (డీఎల్ఫో) జిల్లా. రాష్ట్ర స్థాయి కమిటీల రెండేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో రద్దు చేశామన్నారు. త్వరలో నూతన క మిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిఈవో రాష్ట్ర అధ్యక్షుడు కోరా ఆనంద్. కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కండకర్ల కాంతారావు. ప్రధాన కార్యదర్శి మార్కురాజు, గసాడి మల్లేశ్వరరావు, విద్యా ర్థి సంఘం రాష్ట్ర ఇన్చార్జి చల్లంగి కృష్ణ కార్యదర్శి మామిడి ప్రసాద్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలక పురు షోత్తం. డీఎల్ఫో నాయకులు కవడం కాసులమ్మ, వెంకయమ్మ, మాజీ ఎంపీపీ కవడం మచ్చమ్మ పాల్గొన్నారు.

## జె.ఏ.సి లో కొనసాగే నైతిక హక్కు రాజబాబుకు లేదు

- రాజబాబుది ఏ సంఘానికి నాయకుడు.??
- జె.ఏ.సి ఉద్యమాన్ని చూపించి ఎంపీ టికెట్ తెచ్చుకున్న రాజబాబు
- రాజబాబు అవినీతి, అక్రమాలను,అరాచకత్వాన్ని గుర్తించి రాష్ట్ర సమితి నుండి బహిష్కరించిన గిరిజన సమాఖ్య
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి
- ఏం.లక్ష్మణరావు



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా జె.ఏ.సి లో కొనసాగే నైతిక హక్కు మొట్టడం రాజ బాబుకు లేదని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చంటిబాబు,లక్ష్మణరావు విమర్శించారు.ఆదివాసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన జె.ఏ.సి ఆదివాసీ ఉద్యమాన్ని తన సొంత ప్రయోజనం కోసం వాడుకొని ప్రయత్నాలకు హక్కు లేదనిన్నారు.ఆదివాసి ప్రజా సంఘాల త్యాగాల ఫలితంగా ఏర్పడిన ఆదివాసి ఉద్యమా జె.ఏ.సి నీ భారతీయ ఆదివాసి పార్టీకి తాకట్టు పెట్టి అరకు ఎంపీ టికెట్ తెచ్చుకున్నారు. భారతీయ ఆదివాసీ పార్టీ నుండి కోట్లాది రూపాయలు డొనేషన్ పేరిట దాచుకున్నారు. సుప్రీంకోర్టులో జి.ఓ నెంబరు 3 రిజర్వేషన్ గూర్చి రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని ఉద్యోగస్తుల దగ్గర నుండి లక్షలది రూపాయలు డబ్బులు దండుకొని,సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయకుండా దోచుకున్నారు.ఒక్క పైసా కూడా ఉద్యమానికి ఖర్చులు చేయలేదు.ఆదివాసి ఆత్మగౌర సభ పేరుతో వసూలు చేసిన డబ్బులకు నేటి కూడా ఖర్చులు చెప్పలేదు.ఏకపక్షం నిర్ణయాలతో ఆదివాసి ఉద్యమాన్ని నీరుగారిస్తున్నారు.

ఆదివాసి ఉద్యమాన్ని తీసుకెళ్లి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీల తాకట్టు పెట్టడం రాజుబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు ఆదివాసీ ఉద్యమాన్ని పేరిట పబ్బం గడుపు కుంటున్నారు.

బూర్జువా పార్టీల్లో పుట్టి ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ అయిపోదాం అనుకున్న రాజు బాబు అక్కడ గిడ్డి ఈశ్వరి పార్టీ నుండి తొలగించడంతో, గొడ్డేటి దేముడు మరణించిన అనంతరం ఆ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరూ లేరు నేను సిపిఐ పార్టీలో వెళితే ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తారని ఆశతో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో మోట్టడం రాజబాబు కమ్యూనిస్టు సిపిఐ పార్టీలో చేరిన అనంతరం కూడా తన అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని,ప్రజా ఉద్యమం ద్రోహం చేస్తున్నాడనీ రాష్ట్ర అధ్యక్షుడు నుంచి గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి తొలగించ్చింది.అయిన ఇంక తన అరాచకత్వం తో

జె.ఏ.సి ఉద్యమంలో కూడా దండుకోవడం ఎక్కవాయినందని అన్నారు.ప్రజా ఉద్యమానికి విరాళం వసూళ్లు చేసి కమిటీలకు,సంఘాలకు లెక్కచెప్పడం సంఘం యొక్క నియమ నిబంధనలను దిక్కరించి ఉద్యమాన్ని పక్క దావ పట్టిస్తున్నారు.ఆదివాసి ఉద్యమాన్ని కమ్యూనిస్టు ఉద్యమాన్ని విమర్శించే నైతిక హక్కుల మొట్టడం రాజుబాబుకి లేదని అన్నారు. ప్రజా ఆమోదం లేకుండా

జె.ఏ.సి నీ తన జేబు సంస్థలుగా ఏకపక్షంగా రిజిస్ట్రేషన్ చేయడం వెనుకాల ఆదివాసీ ఉద్యమంపై నియత్రుత్వం పోకడకు నిదర్శనం అన్నారు.అందుకని అన్ని ఆదివాసీ ప్రజా సంఘాల సమావేశంలో ఆదివాసీ ఉద్యమాన్ని రక్షించి, హక్కులు,చట్టాలు పరిరక్షణకు ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల కంకణం కట్టుకున్నారు.దిన్ని జీర్ణించుకోలేని రాజబాబు ఆదివాసీ సంఘాల, కమ్యూనిస్టు పార్టీ లపై విమర్శించడం సూర్యుడు మీద ఉమ్మేసినట్టే అని అన్నారు.

## శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు.



**అధ్యక్షులుగా బుగడి రామ గోవిందరావు, కార్యదర్శిగా లాలం అప్పలనాయుడు ఎన్నిక.**

**పరవాడ (పెన్ పవర్ )మార్చ్ 9:** మండలం,ఈ బోనంగి ఫార్మసిటీ కాలనీ కొండపై వెలసి ఉన్న శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 2025-2028 సంవత్సరాలకుగాను అధ్యక్షులుగా బుగిడి రామ గోవిందరావు , కార్యదర్శిగా లాలం అప్పలనాయుడు , కోశాధికారిగా పత్సమట్ల లోవరాజు , కమిటీ సభ్యులుగా గొర్లి కనకారావు , మేడిశెట్టి బాలాజీ నాయుడు , సిహెచ్ వి. సత్యనారాయణ , రేలంగి ధనరాజు , ఎంవిజి. రామశేఖర్ , శ్రీమతి బొడ్డు అమరావతి , శ్రీమతి సాలాపు కేదారి కనక సంతోషి (దీపిక ) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యయన యాత్రను ప్రారంభించిన సిపిఎం నేతలు.



**పరవాడ.(పెన్ పవర్) మార్చ్ 9:** మండలంలో తాడి గ్రామంలో ఆదివారం సిపిఎం నేతలు అధ్యయన యాత్ర ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రుత్తల. శంకర్రావు మాట్లాడుతూ తాడి గ్రామంలో ప్రజలు తీవ్రమైన కాలుష్యంతో కిడ్నీ, చర్మం, ఊపిరితిత్తులు, కంటి సమస్య, క్యాన్సర్, నరాల బలహీనత, ఎముకలు పనిచేయకపోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే గ్రామాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం పదో తేదీన సాయంత్రం నాలుగు గంటలకి తాడి గ్రామానికి వస్తున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు శంకర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, కండేపల్లి. అప్పలరాజు, లక్ష్మి, పార్వతీ అప్పల నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుని కలిసిన కేటిబి నాయకులు



**గాజువాక పెన్ పవర్, మార్చ్ 09:** టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు , శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుని శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం అడ్హాక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న ఆధ్వర్యంలో బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు కార్పొరేటర్ రాజాన రామారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు. పలు సమస్యలను విశీదీకరించారు. సానుకూలంగా స్పందించిన పల్లా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .కార్యక్రమంలో నాయకులు విందుల. రమణ,నాగేశ్వరరావు, గూటూరు. శంకరరావు,గంధం వెంకటరావు,గోవింద్,కరణం. కనకారావు,నీరుకొండ రామచంద్రరావు,మహాలక్ష్మి నాయుడు,సంద్రాన దేముడు తదితరులు పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీ కి 5 వేల చెక్కు అందజేసిన బొత్స ఉమా చారిటబుల్ సంస్థ చైర్మన్ దిలీప్, కేఎన్ఆర్, జగదీష్




**గాజువాక పెన్ పవర్, మార్చి 09:** అఫీషియల్ కోలనీ డిజైర్ సొసైటీ లో ఉన్న హెచ్.ఐవి భాదిత పిల్లలకు శ్రీ బొత్స ఉమా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిజేపి నాయకులు బొత్స దిలీప్ ఆద్వర్యంలో ముఖ్య అతిధిగా కన్వీనర్ డా. కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు .

డిజైర్ సొసైటీ పిల్లలకు పౌష్టికాహారం కిట్లు మరియు 5 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి అమ్మ బొత్స ఉమా జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి నెల పేదలకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . కార్యక్రమంలో బొత్స జగదీష్, దామోదరరావు, బాలరాజు,మోహనరావు, తారకేశ్వరరావు,తిరునంధరావు,హరిప్రసాద్,జ ోగారావు,మోహన రావు, నాగబూషన్,గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి కోసం దృష్టి.....!

# ముందు చూపే కంటి కి రక్షణ



**కురుపాం, పెన్ పవర్, మార్చి -9,**
(నీటి కాసుల వ్యాధి)
ప్రపంచ గ్లకోమా వ్యాధి వారోత్సవాలు..
: (09.03.2025నుండి 15.03.2025)

మానవ అవయవాలు అన్నింటా అత్యంత ప్రధానమైనవి కళ్లు అందుకే సర్వే%శీ%ద్రియానాం నయనం ప్రధానం...... ప్రధానం అన్నారు పెద్దలు. కంటి చూపు లేకపోతే భాహ్య ప్రపంచం చీకటి మయం. ప్రపంచంలో మానవునికి కంటి చూపు లేదంటే అది వారి శాపంగా సమాజం అవహేళన చేస్తున్నారు కానీ అది వారి లోపం అని గుర్తించాలి. ఆ లోపాలను సరిదిద్దు అవకాశం నేటి వ్కెద్య శాస్త్రం లో ఎంతో పరిణితి చెంది ఎన్నో అపూర్వ అవకాశం అందించారు. అందుకే కళ్లను నిత్యం కాపాడుకునేందుకు శ్రమించడం, ఎటువంటి వ్యాధులుకు గురి కాకుండా శ్రద్ధ తీసుకుని ప్రతీ ఆరు నెలలకు నేత్ర వ్కెద్యులు ని సంప్రదించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు ఆహారపు అలవాటు తో ఎక్కువగా రక్తపోటుకు గురి అవుతున్నారు. దీని కారణంగా గ్లూకోమా (నీటి కాసులు వ్యాధి) బారినపడి కంటి చూపును కోల్పోతున్న సందర్భంలు అధికంగా వున్నాయి.

**గ్లకోమా అంటే ఏమిటి:-**

గ్లకోమా(నీటికాసులు) అనేది కళ్ల కి సంబంధించిన వ్యాధి. కంటి యొక్క డ్రైనేజ్ నిర్మాణాలు సరిగ్గా పనిచేయక పోవడం వలన కంటి లోపల పీడనం పెరిగి ఆప్టిక్ నరానికి హానీ కలిగిస్తుంది. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించక పోయినా క్రమేణా చూపు కోల్పోవచ్చు. ఈ వ్యాధి బారిన పడిన చాలామందికి వ్యాధి వచ్చినట్లు తెలియదు. దీనిని తెలుసుకొన నిచో లేదా చికిత్స చేయించు కొననిచో శాశ్వతంగా చూపు కోల్పోవచ్చు. ప్రధమంగా ఈ వ్యాధి ని కంటి ఒత్తిడి నీ పరీక్షించి గుర్తించ వచ్చు.



ఈ ప్రక్రియనే "ఇంట్రా ఆక్యులర్ ప్రెషర్" అంటారు. ఆరోగ్యకరమైన కన్ను అక్వియస్ అనే ద్రవ పదార్థాలు ఉత్పత్తి చేస్తుంది. మరియు అదే స్థాయి లో డ్రైన్ చేస్తుంది. ఈ డ్రైనేజ్ ప్రక్రియ ను అడ్డుకోబడినప్పుడు అధిక ఒత్తిడి వచ్చి ద్రవం సాధారణ స్థాయిలో బయటకు వెళ్లదు. దీని ద్వారా పెరిగిన ఒత్తిడి ఆప్టిక్ నరానికి ఎదురుగా తోస్తుంది. తద్వారా కన్ను కి నష్టం కలిగే అవకాశం ఉంది. దీని వల్ల క్రమ క్రమంగా కంటి చూపు కోల్పోవచ్చు.

గ్లకోమా ఎవరికి వస్తుంది:-

1. కుటుంబం లో గ్లకోమా చరిత్ర వున్నవారికి(వంశ పారంపర్యంగా)
2. మధు మేహ వ్యాధి వున్నవారికి
3. బి.పి వున్నవారికి(రక్త పోటు)
4. దీర్ఘ కాలిక స్టెరాయిడ్స్ వాడకము వున్నవారికి
5. ప్రమాదాలలో కంటికి గాయాలు అయినప్పుడు.

గ్లకోమాను ఎలా కనుగొనవచ్చు:-

గ్లకోమాను కనుగొనడానికి కంటి వైద్యుడి చే పూర్తి పరీక్షలు చేయించు కోవడం ఉత్తమ మార్గం. సంపూర్ణ కంటి పరీక్షలో కంటి ఒత్తిడి (ఐ. ఓ. పి) కొలత,కంటి డ్రైనేజ్ ప్రక్రియ మరియు ఆప్టిక్ నరాన్ని పరీక్షించడం,కంటి విజువల్ ఫీల్డ్ పరీక్షలు ద్వారా కంటి చూపు నీ పరీసీలించి గ్లకోమా ను గుర్తిస్తారు.

గ్లకోమా కు చికిత్సలు:- ఈ వ్యాధి వచ్చినట్లు గుర్తించిన వెంటనే కంటి ఒత్తిడి ని తగ్గించడమే దీనికి ప్రధాన చికిత్స. దీర్ఘ కాలిక నియంత్రణ ఇచ్చే కంటి చుక్కల మందు మరియు మాత్రలు వాడకం చాలా ముఖ్యం. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స కూడా చేయవలసి వస్తుంది. క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి. గ్లుకోమా ను ముందుగా పసిగడితే వైద్యం ద్వారా కళ్ళ ను కాపాడుకోవచ్చని కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా ప్రత్యేక గ్లకోమా అవగాహన సదస్సులు. ప్రత్యేక వైద్య శిభిరం లు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ డా. భాస్కరరావు తెలిపారు.






# పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న :ఎమ్మెల్యే వంశీ కృష్ణ







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 9:** దక్షిణాన నియోజకవర్గాల శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పూర్ణా మార్కెట్ వద్ద గల శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతర మహొూత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో అయన పాల్గొని భక్తులకు అమ్మవారి ప్రసాదాలను పంపినిచేసారు. టిడిపి సౌత్ ఇన్చార్జి సుధాకర్ ఆలయ ఈవో,స్థానికకార్పొరేటర్ ,పాల్గొన్నారు. అనంతరం 33 వార్డులో శ్రీ శ్రీ శ్రీ నీలమ్మ అమ్మవారి జాతర మహొూత్సవంలో భాగంగాఆదివారం మహా అన్న సమారాధన లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో, ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు . కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి . పాల్గొన్నారు.

కేజీహెచ్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలో రాష్ట్ర మంత్రి అనిత తొ కలసి అయన పాల్గొన్నారు.

ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో హెూంశాఖ మంత్రి అనిత. మాట్లాడుతూ ప్రతి మహిళలు సమాజంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రతి మహిళ రేపటి సమాజ అభివృద్ధికి పునాది అని కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు బాబ్జి ఇన్చార్జ్ సుధాకర్ కేజీహెచ్ సూపర్డెంట్ ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అన్నసమారాధన కార్యక్రమాలు మొదలుపెట్టి వేటికి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా లయన్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే,నగర పోలీస్ కమిషనర్ పాల్గొని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 45 మంది రక్తదాతలు రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివేకానంద సంస్థ చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సంస్థ అభివృద్ధికి తమ సహాయ



సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో రక్తం కొరత చాలా ఉందని,రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన సంస్థ వారిని,రక్తదాతలందరినీ అయన అభినందించారు, వృద్ధాశ్రమంలో వృద్ధులను సొంత తల్లిదండ్రుల వలె సంరక్షిస్తూ, గొప్ప గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వివేకానంద సంస్థకు ఆయన సలహాలు సూచనలను అందించారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న 10 వ తరగతి విద్యార్థులకు ప్లాంకులను, పెన్నుల సెట్స్ అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రమణ మూర్తి ప్రముఖ సంఘ సేవకులు హనుమంతరావు. ద్రోణం రాజు శ్రీవత్సవ. 39 వ వార్డు కార్పొరేటర్ సాధిక్, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి యం ఏ జహీర్ అహ్మద్. కందుల. నాగరాజు,వేణుగోపాల్. సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో మహిళా దినోత్సవ వేడుకలు

**గాజువాక:పెన్ పవర్, మార్చి08:** మహిళా దినోత్సవం సందర్భంగా 74 వార్డు దయాల్ నగర్ క్వారీ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయంలో మహిళా కమిటీ లో ఉంటున్నటువంటి మహిళలందరికీ 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి చిరు కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ స్వర్ణ నూకాంబిక ఆశీస్సులు ఈ మహిళలందరి పైన ఈ గ్రామస్తులు పైన గాజువాక నియోజవర్గం ప్రజలందరి పైన ఉండాలని ఆయురారోగ్యాలతో ప్రజలందరూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కోరి రోడ్డు స్వర్ణ నూకంబిక మహిళా కమిటీ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పోస్టర్ ఆవిష్కరణ చేసిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు. అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం





**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేని పెస్టోలో చెప్పినా విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్ మెంట్.వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు.నిరుద్యోగ యువతకు 3000 భృతి చెల్లించాలని.కొత్త మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ప్రయత్నాలు ఉపాహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన "యువత పోరు"అనే కార్యక్రమం పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాడేరు అరకు శాసన సభ్యులతో నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు.ఈ నెల 12 న విద్యార్థులు తల్లి తండ్రులు నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించనున్నారు,

అందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తల్లి తండ్రులు నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు. జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా.జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ,వైస్ ఎంపీపీ కుంతూరు కనకలమ్మ.

జి.మాడుగుల వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి.మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, పాంగి నాగరాజు.ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటి బాబు.మాజీ చైర్మన్ లకే రామ సత్యవతి,పీసా కమిటీ ఉపాధ్యక్షులు బోనంగి రమణ.సీనియర్ నాయకురాలు లకే రత్నబాయి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ దుర్గమాంబ నూతన ఆలయ నిర్మాణానికి జనసేన నాయకుడు కేఎన్ఆర్ రు"10 వేలు వితరణ.



**పరవాడ(పెన్ పవర్): మార్చి 9:** మండలం పెద్దముసిడివాడ జనసేన పార్టీ నాయకుడు కరణం నర్సింగరావు తన దైవభక్తిని మరోసారి చాటుకున్నారు. 79 వ వార్డు లంకెలపాలెంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ దుర్గ మాంబ ఆలయ నిర్మాణానికి రు"10 వేల 116 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గతంలో గండివానుపాలెం ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కూడా ఆర్థిక సహకారం అందించారు. ఆదివారం తన జన్మదినం కావడంతో ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు నర్సింగరావు తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు సుందరపు శ్రీనివాస్, నార్ పిన్ని సంతోష్ నాయుడు, బలిరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాసాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 9. :** జీవీఎంసీ 86 వార్డు పరిధిలో గల రాసాలమ్మ కాలనీలో రాసాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికో 13వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 87వ వార్డు వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పాల్గొని అమ్మవారికి పూ జలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిరు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.



ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నవారు సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, బండారు గణేష్, ఆలయ కమిటీ సభ్యులు మమ్మి అప్పలనాయుడు, కారు నాయుడు, మేస్త్రి సుబ్బయ్య, రాసాలమ్మ కాలనీ ప్రెసిడెంట్ టీవీ నాయుడు, అనకాపల్లి రవి, ఆకులు నగేష్ బొద్ద రమణ, ఆనంద సాయి,నెల్లూరు శ్రీను, పత్తిపాటి ప్రసాదు, ఐటిఐ శ్రీను, ప్లంబర్ శ్రీని వాస్, నాలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పీ-4 సర్వేని పక్కాగా చేపట్టాలి..

- వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తరాదు..
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 9 :** మార్చి 8 నుంచి జిల్లాలో ప్రారంభమైన పీ-4 సర్వేను ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్నర్ షిప్ ) పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 2 లక్షల 65 వేల గృహాలకు సర్వే చేయాల్సి ఉన్నందున, ప్రతి అధికారి పక్కా ప్రణాళికతో ప్రతి రోజూ సర్వే చేయాలని అన్నారు. పీ4 సర్వేపై ఇప్పటికే శిక్షణ కార్యక్రమం నిర్వహించినందున, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా జాగ్రత్తగా చేయాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు వారి వృత్తుల రీత్యా ఉదయమే బయటకు వెళ్ళి, సాయంత్రం తిరిగి వచ్చే అవకాశం ఉన్నందున, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వేను చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇళ్లు పేదరికాన్ని అధిగమించి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ విధానం అవలంభించనుందని అన్నారు. కావున ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో ఒక్కొక్కరూ రోజుకు కనీసం 90 వరకు సర్వేలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జూన్ మాసాంతం వరకు పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను ఇప్పటినుంచే తీసుకోవాలని హితవు పలికారు. ప్రతీ ఎం.పీ.డి.ఓ, కమిషనర్ వారి పరిధిలోని నీటి కొళాయిలు, బోర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలు ఉన్న చోట తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేసారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే బోర్లు వేయడం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. పురపాలక పరిధిలో కొత్తగా ఏర్పడిన కాలనీలకు కూడా తాగునీటి సరఫరా కావాలని వివరించారు. ప్రతీ వారం తాగునీటి పరీక్షలు జరిపి రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. స్వచ్ఛంధ సంస్థలు,



దాతల సహకారంతో ఎక్కడికక్కడ చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 11గంటల తరువాత ఆకతాయిలు సంచరిస్తే చర్యలు తప్పవు









- సహేతుకమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు పట్టణాల్లో తిరిగితే టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- జిల్లా వ్యాప్తంగా జనవరి నుండి ఇప్పటి వరకు 850 మందిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కౌన్సిలింగు నిర్వహించిన పోలీసు అధికారులు

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, విజయనగరం మార్చి 09:** జిల్లాలో సహేతుకరమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు బహిరంగంగా తిరిగిన వారిపై కేసులు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదివారం హెచ్చరించారు. రాత్రి సమయాల్లో గస్తీ, పెట్రోలింగు నిర్వహించే నమయాల్లో పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని, అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విజయనగరం పట్టణంలో రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, దాసన్నపేట రైతు బజార్, రింగు రోడ్డు, కొత్తపేట, ఐస్ ఫ్యాక్టరీ, జమ్ము, విటి అగ్రహారం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం మున్సిపాల్టీల్లో కొన్ని ముఖ్య ప్రాంతాల్లోను పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు, షాపులు, టిఫిన్ బండ్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకొంటూ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగించినా, సహేతుకరమైన కారణాలు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో సంచరించిన వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతోపాటు, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సిలింగు నిర్వహిస్తున్నామన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు రాత్రి గస్తీల్లోను, పెట్రోలింగు నిర్వహించడంలో మౌళికమైన మార్పులను చేపట్టారు. రాత్రి పెట్రోలింగు, గస్తీ విధులకు వెళ్ళే పోలీసు సిబ్బందికి సంబంధిత పోలీసు అధికారులు సమావేశమై, రాత్రి గస్తీలో నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్ధేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా బీటు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాయింటు పుస్తకాలుగల ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయా బీటు పరిధిలో నివసించే హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కదలికలను గమనించాలని, ఆయా వివరాలను బీటు పుస్తకంలో నమోదు చేయాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించి, వారి వేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరంతో చెక్ చేయాలని, వారి నేర చరిత తెలిసిన తరువాతనే వారిని విడిచిపెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ వెంట తప్పనిసరిగా టార్గెట్స్, విజిల్స్, లాఠీలను తప్పనిసరిగా తమవెంట తీసుకొని వెళ్ళాలన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పెట్రోలింగు తిరిగే వాహనాలను, బీటు పర్యవేక్షణ అధికారులను నిరంతరం రాత్రుళ్ళు అప్రమత్తం చేయాలని పోలీసు కంట్రోల్ రూం సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అంతేకాకుండా, అవసరమైన సమయాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు కారణాలు లేకుండా రాత్రి 11గంటల తరువాత సంచరించే వారిపై జిల్లా వ్యాప్తంగా 845 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# జర్నలిస్టులకు వృత్తిపరంగా రక్షణ కల్పించాలి





- జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు మంజూరుకు గంట దృష్టికి
- జర్నలిస్టులపై దాడులకు దిగడం సరికాదు
- గాజువాకలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు

**భీమిలి, పెన్ పవర్, 9 :** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభు త్వం ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫె డరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతు మహంతి నారాయణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మధురవాడలోని జాతరలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మధురవాడ యూనిట్ 2025కు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా నారాయణ్ మాట్లా డుతూ జర్నలిస్టులకు వృత్తిపరంగా రక్షణ కల్పిం చాలని,పింఛన్లు, అక్రిడేషన్లు, బీమా సౌకర్యం ఏర్పరచాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ పట్నం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు మాట్లాడుతూ మధురవాడ, ఆనందపురం,భీమిలి ప్రాంత జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అదేవిధంగా మధురవాడ ప్రెస్ క్లబ్ కు కూడా స్థలం కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు.ఏపీడబ్ల్యూజే ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్ మాట్లా డుతూ వార్తలు రాసే జర్నలిస్టులపై దాడులకు దిగడం సరికాదని ఇటీవల గాజువాకలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఫెడరేషన్ జాయింట్ సెక్రెటరీ గొడబ రాంబాబు ఇంటిపై కొందరు దుండగులు దాడి చేయడం దానిపై దువ్వాడ పోలీస్ స్టేషన్లో కృష్ణ నమోదు చేశా మని దోషులను తక్షణం అరెస్టు చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.ఆనంద్ తన స్వాగ త ఉపన్యాసంలో మధురవాడ ఏరియాలో జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిం చారు. మార్చి 28న విశాఖపట్నంలో నిర్వహి స్తున్న ఉగాది సంబరాల్లో జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని పిలుపునిచ్చా రు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బొక్కా త్రిమూర్తులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశా ధికారి బి. సీతారామమూర్తి,ఫెడరేషన్ ప్రతినిధు లు నెలరాజు, రాజారావు, శ్రీహరి, గణేష్, సాయి గుణ, రంజన్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ స్థానాన్ని రెండు పార్లమెంట్ స్థానాలుగా చేసి గిరిజనులకు రిజర్వు చేయాలి..



**కురుపాం, పెన్ పవర్,మార్చి -9,** ప్రస్తుతం ఏడు అసెంబ్లీ స్థానాలతోభౌగోలికంగా పాలనకు ఇబ్బందిగా ఉన్న అరకు పార్లమెంట్ స్థానాన్ని డీ లిమిటేషన్ లో రెండుగా ఒకటి మన్యం జిల్లా పార్వతీపురం పార్లమెంట్ గా మరొకటి అల్లూరి జిల్లా అరకు పార్లమెంట్ గా రెండుగా విభజన చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు.

ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసారు.

ఈ సందర్బంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.

అలాగే రెండు స్థానాలు గిరిజనులకు రిజర్వ్ చేయాలని అన్నారు.

అలాగే గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర శాఖ కార్యాలయం విశాఖపట్నం లో ఏర్పాటు చేయాలని అన్నారు. అప్పుడే అధికంగా గిరిజనులు ఉన్న ప్రాంతంకావడంతో గిరిజనులకు పాలన చేరువ అవుతుందని తెలిపారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన హుకుంపేట సర్పంచ్ సమ్మెడ పూర్ణిమ





**పెన్ పవర్ అల్లూరి జిల్లా హుకుంపేట మార్చి 09:** హుకుంపేట పంచాయతీ దాలిగుమ్మడి గ్రామం లో ఏప్రిల్ నెల లో జరిగే ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంకు గాను జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.. ఈ క్రికెట్ టోర్నమెంట్ ని హుకుంపేట పంచాయతీ సర్పంచ్ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది... ఈ సందర్బంగా సర్పంచ్ పాల్గొన్నా ఇరు జట్ల కు అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమేశ్ హుకుంపేట వైస్సార్సీపీ మండలం అధ్యక్షులు అనిల్,స్పోర్ట్స్ ఆర్గనైజషన్ సభ్యులు చిన్నయ్య, విష్ణు.టీచర్ మధు, పేసా కమిటీ సభ్యులు గణేష్, వెంకట్, గ్రామస్తులు తిలక్, రాము, మాలన్న తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

- మూడో రోజు వైభవంగా హెూమాలు, సౌర, అరుణ,మంత్రాహనాలు,
- ఆదివాస హవనములు, సూర్య నమస్కారము లు, అష్టబంధన ,మర్దన కార్యక్రమాలు -





**భీమిలి, పెన్ పవర్, మార్చి 9 :** నగరంలోని మధురవాడ ,మిధిలాపురి ఉడా కోలని ,బింద్రానగర్,షిప్ యార్డు లే అవుట్ శ్రీశ్రీశ్రీ విజయగణపతి,ఏకశిల నాగాభరణ, శివలింగ ము,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునః ప్రతిష్టా మహెూత్సవములు ఘనంగా జరు గుతున్నాయి. బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ,బ్రహ్మశ్రీ ఇప్పిలి సాయికిరణ్ శర్మ,బ్రహ్మశ్రీ అర్జింగి జగదీశ్వర్ ల పర్యవేక్షణ, నిర్వహణలో బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ ఆధ్వర్యము లో 12 మంది వేద పండితులతో పునః ప్రతిష్టా మహెూత్సవములను మార్చి 7 నుండి ప్రారంభిం చిన సంగతి తెలిసిందే.ప్రతిష్టా మహెూత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం ఉదయం సుప్రభాతసేవ,వేదపారాయణ,హెూమములు, సౌర, అరుణ,మంత్రాహనాలు,ఆదివాస హవన ములు,సూర్య నమస్కారములు అనంతరం అష్టబంధన కార్యక్రమం, కన్నెపిల్లలచే డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీ ఆధ్వర్యంలో మర్దన కార్య క్రమం తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిపా రు .సాయంత్రం అర్చనలు, విశేష హెూమములు, కళా హెూమములు, శేష హెూమములు,పంచశ య్యాదివాసం, చతుర్వేద పారాయణ, అష్టదిగ్బ లి, వేదస్వస్తి, తీర్ధ ప్రసాద వితరణతోకార్యక్రమం ముగిసింది. మహెూత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు అనగా సోమవారం దీక్షాదారులచే యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ , మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం, అవబృత స్నానం,వేద ఆశీర్వచనం, పండిత సత్కారం జరుగునని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు.

మహెూత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు సోమవా రం జరుపబోయే విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో భక్తు లందరూ పాల్గొని శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ భ క్తులను కోరారు..

# అమ్మ లా కంటికి రెప్పగా నర్సింగ్ సిబ్బంది





- మహిళలు ఎప్పుడు మహారాణులే
- మేనిఫెస్టోలో కూడా మహిళలకు తొలి ప్రాధాన్యత
- పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు
- మహోన్నత వ్యక్తులు నర్సింగ్ సిబ్బంది
- మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- కేజీహెచ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 9:** సమాజంలో మహిళలు ఎప్పుడూ మహారాణు లు గానే నిలుస్తారని రా ష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితా అన్నారు.ఆదివారం ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షు రాలు గంగాభవాని, కార్యదర్శి వరలక్ష్మి ఆధ్వ ర్యంలో ఆంధ్ర మెడికల్ కళాశాల సమావేశ మం దిరంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం లో హోం మంత్రి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహి ళలు ఎప్పుడో మహా రానులగా నిలుస్తారన్నా రు. కన్న తల్లిదండ్రులు కూడా పిల్లలను చూసు కోలేని నేటి పరిస్థితుల్లో వృత్తి బాధ్యతలో భా గంగా ఆసుపత్రికి వచ్చిన రోగులను అమ్మ లా కంటికి రెప్పగా చూసుకునే గొప్ప మహోన్నత వ్యక్తులు నర్సింగ్ సిబ్బంది అని వారి సేవలను కొనియాడారు. వారు అమ్మ లా అందించే సేవలు రోగికి ఎంతో మేలు చెకురు తాయన్నా రు. మహిళల లేకపోతే సమా జంలో పురుషుల పాత్ర ఏమాత్రం లేదని, ఆమె సేవల ను ఈ ఒక్కరోజు మాత్రమే కాకుండా నిరంతరం గుర్తిం చాల్సిన అవసరం ఉందన్నారు. యంత్రం లా పనిచేస్తూ ఎటువంటి జీతాన్ని ఆశించకుండా తల్లిలా కుటుంబ సభ్యుల కోసం, సమాజం కో సం పని చేస్తుందని మహిళల సేవలను ప్రశంసిం చారు. గతంలో మహిళల సాధికారత, ఓటు హ క్కుల కోసం కూడా పోరాటాలు చేయాల్సిన ప రిస్థితి ఏర్పడిందన్నారు. నేడు దేశ,రాష్ట్ర జనా భాలో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్య లో ఉన్నారని అన్నారు. నేడు ప్రభుత్వాలు కూ డా మేనిఫెస్టోలు తయారు చేసే సమయంలో మహిళలకు తొలి ప్రాధాన్యత ఇచ్చే అంశాలను పొందుపరుస్తున్నారని పేర్కొన్నారు. సమాజాన్ని గౌరవిస్తేనే మన బాధ్యతలను చట్టాలను పరి రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ప్రతి తల్లిదండ్రి పిల్లలను బాధ్యతగా, భద్ర తగా పెంచాలన్నారు. ఓవైపు ఇంటిని,మరోవైపు ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తున్న మహిళలను చూసి నేటి తరంలో ప్రతి ఒ క్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉం దన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆత్మ ధై ర్యంతో ముందుకు సాగాలని కోరారు. తమ తమ వృత్తుల్లో మహిళలు ధైర్యంగా ఉండాల న్నారు. నర్సింగ్ అసోసియేషన్కు సంబంధించి న అంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుం టామన్నారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డ్లో కూడా సీసీ కెమెరాలు ఉండేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆస్పత్రి ఉన్నతాధికారులను ఆదే శించారు. మహిళలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ప్రవేశపెట్టిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వశాఖ లో కూడా మహిళల రక్షణకై అంతర్గత కమిటీలు నియమించాలని అధికారులను ఆదేశించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నేడు సమాజం లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సైతం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూనే ఉన్నా రు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అమ్మలా సేవలం దించే నర్సింగ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమ న్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి,ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర చైర్మన్ సీతమ్మ రాజు సుధాకర్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య దేవి, కేజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వాసవి లత, డిసిఎస్ ఆర్ ఎమ్ఓ డాక్టర్ మెహర్, ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ విశాఖ జిల్లా యూనిట్ అధ్య క్షురాలు టి.గంగాభవాని, కార్యదర్శి జివిఎస్ వరలక్ష్మి, కోశాధికారి వంశీ, వైస్ ప్రెసిడెంట్ ఎం. ఇందిర, కార్యవర్గ సభ్యులు, గ్రేడ్ వన్ నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి,ఏపీఎంఐడిసి ఈఈ నా యుడు, గ్రేటు నర్సింగ్ సూపర్డెంట్లు కల్పన మౌలి, సుగీతస్వర్ణలత, ఆసుపత్రికి చెందిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపలువురు టిడి పి,జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగానే ఉమ్మడి విశాఖ జిల్లా వ్యా ప్తంగా పలు ఆసుపత్రిలకు చెందిన రోగులకు ఉత్తమ సేవల అందజేసిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సును ఘనంగా సత్కరించారు.







# శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్ర స్థాయి జాతర

**మే. 11,12,13,తేదీల్లో**



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్ర స్థాయి జాతర ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సమక్షంలో జాతర తేదీలు ఖరారు.ఆలయ కమిటీ సమక్షంలో ఈ ఏడాది మోదమ్మ తల్లి రాష్ట్ర స్థాయి ఉత్సవాలు.గిరిజనుల ఇలవేల్పు,ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్రస్థాయి జాతరను మే. 11,12,13,తేదీల్లో నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు వెల్లడించారు. ఉత్సవ తేదీలను ఖరారు చేసేందుకు ఆదివారం సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు అధ్యక్షతన గ్రామ పెద్దలు,పలు సంఘాల నాయకులు,వర్తక సంఘం నేతలతో సమావేశం నిర్వహించారు.ఏడాది రాష్ట్ర స్థాయి జాతర నిర్వహించేందుకు మే.11,12, 13,తేదీలు దివ్యమైన ముహూర్తం అని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్య స్వామి స్పష్టం చేశారు.దీంతో ఇదే ముహూర్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామ పెద్దలు ఏకీభవించారు.

ఈ ఏడాది ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు.గతంలో కన్నా భిన్నంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా భారీ స్థాయిలో ఏడాది మోదకొండమ్మ తల్లి ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు చెప్పారు. ఉత్సవాలకు మోదకొండమ్మ తల్లి భక్తులు,అన్ని వర్గాల ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.త్వరలో పూర్తిస్థాయి ఉత్సవ కమిటీని వెల్లడిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కె.సింహాచలం నాయుడు,మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, వైయస్సార్సీపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరి మంగళన్నదొర,వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు రాంబాబు,వైయస్సార్ సిపి జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్,వర్తక సంఘం నాయకులు అనిల్,బురెడ్డి నాగేశ్వరరావు,శివరాత్రి నాగేశ్వరరావు,ఉడా త్రినాథ్, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర,టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయుడు,గ్రామ పెద్దలు పలాసి కృష్ణారావు,కిల్లు రామ్మూర్తి నాయుడు,అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వర్తక సంఘం ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలుకు చరమగీతము

**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 9 :** మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కొత్త చెరువు, మైనింగ్ నిబంధనలకు విరు ద్ధంగా, యదేచ్చగా మట్టిని తరలిస్తున్నారు తోలు కున్నోడిది తోలుకున్నంత ఆడగేదెవరు,గత కొ న్ని రోజులుగా సాగుతున్న ఈ అక్రమ మట్టి రవా ణాకు ప్రజలు చైతన్యవంతులు అయి చరమగీ తం పాడారు, అక్రమంగా మట్టి తరలిస్తున్నార ని అందిన సమాచారం మేరకు పద్మనాభం సీ.ఐ సి.హెచ్ శ్రీధర్ అతని సిబ్బంది కలిసి సదరు ప్రదే శం వద్దకు వెళ్లి మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్ట ర్లు ,ఒక జె.సి.బి.ను అదుపులోనికి తీసుకుని తదుపరి చర్య నిమిత్తం పద్మనాభం తాసిల్దార్ ఆనందరావుకు సమాచారం అందించారని.ఆది వారం ఒక ప్రకటన లో ఆదివారం తెలిపారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- విద్య, ఉద్యోగ వ్యాపారాల్లో కూడా మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారు.






**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 9 :** ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ భలోపిత కార్యక్రమం వారు కురపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎం విజయకుమార్ ఎంపీడీవో పద్మనాభం మండ లం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, మాట్లాడు తూ మహిళలందరూ ఆర్థిక అభివృద్ధి మహిళా సాధికారత, హక్కులు సాధించగలిగినప్పుడే వారు సంపూర్ణ మహిళాభివృద్ధి పొందగలరు. మొట్టమొదటిసారిగా 19వ శతాబ్దంలో మొదటి దశలో మహిళలు ఓటు హక్కును పొందేందుకు ఉద్యమించి, తదుపరి మగవారితో పాటు సమా న పనికి సమాన వేతనం ఈరోజు సాధించగలి గారు. అలాగనే విద్య, ఉద్యోగ వ్యాపారాల్లో కూడా మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారు. గ్రామాల్లో మహిళలు స్థానిక సంస్థల్లోనూ అలాగే చట్టసభల్లో కూడా మహిళా రిజర్వేషన్లు ద్వారా పరిపాలనలో భాగస్వామ్యం పొందాలని సూ చించిరి. అలానే పిల్లలను బాగా క్రమశిక్షణ తో పెంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తల్లి దండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు స్కూల్ హెచ్ఎం పి శ్రావణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం కాని సమాజం కానీ అభివృద్ధి చెందుతుందని అయితే మహిళ అభివృద్ధి అనేది ఒక విద్య ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. తదు పరి గ్రామానికి స్ట్రీట్ లైట్లు ఎండిఓ చేతుల మీ దుగా మహిళా సంఘాలకు అందించారు .

ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం ప్రోగ్రాం మేనేజర్ కరోతు దుర్గరాజు, యానిమేటర్లు చందక జానకి, పోసర్ల మనీ మహిళలు పాల్గొన్నారు

## త్రిశక్తి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



**గాజువాక :పెన్ పవర్ మార్చి08:** మహా విశాఖ నగరపాలక సంస్థ 87 వార్డు పరిధిలో లక్ష్మీపురం కాపు వీధిలో ఉన్న త్రిశక్తి అమ్మవారు ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి,87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవిరెడ్డి సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు సిరిసపల్లి బాబురావు, ప్రెసిడెంట్ పెంటరావు,సింహాద్రి, బోర్లు కనకారావు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు స్థలలు,ఇల్లు మంజూరు చేయాలి

- మార్చి 9 నుండి 25 వరకు జిల్లా చైతన్య అధ్యయనం యాత్ర
- ప్రజా చైతన్య అధ్యయన యాత్ర జిల్లాలో ప్రారంభంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.** అల్లూరి జిల్లా ఇల్లు నిర్మాణానికి పేదలకు స్థలం కేటాయించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు. పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా చింతలవీధి పంచాయితి లో సమస్యలపై స్థానికి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూ మార్చి 8 తేదీ నుండి 28 తేదీ వరకు గ్రామ పర్యటన నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి అర్జీలు సమర్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సభలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఇల్లు స్థలం లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు.పీఎం జన్మన్ స్కీం కింద ఇవి మంజూరు చేస్తున్న ఇళ్లకు యూనిట్ కాస్టు ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ఇల్లు లేని ప్రతి పేదలకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్రాగునీరు,పెన్షన్లు తదితర సమస్యలు తీవ్రంగా ఉందని అన్నారు.200ఎకరాలకు సాగునీరు అందించేందుకు చెక్ డ్యాం నిర్మాణం చెప్పటాలని, చెరువు లో మట్టి పూడిక తీయాలని ప్రజలు కోరారు. పి.ఎం కిసాన్ కొంత మంది కి ప్రభుత్వం రాయితీ అందడం లేదని,ఉపాధి పనులు ప్రారంభం తక్షణం చేయాలని , గతం లో రెండు వారం రోజులుగా పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించలేదని అన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందరరావు,దాస్,పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు

## ఏ కష్టం వచ్చినా నేనున్నాను. ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే.

**గుమ్మలక్ష్మీపురం 09,మార్చి. పెన్ పవర్.** జియ్యమ్మవలస మండలం, కన్నపుదొరవలస గ్రామానికి చెందిన,ఈగల. సత్యనారాయణ అనే వ్యక్తి అనారోగ్యానికి గురైన విషయం కుటుంబ ప్రభుత్వ విప్ %డ% ఎమ్మెల్యే జగదీశ్వరి దృష్టికి తీసుకురావటం తో ఆమె వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 63,727 /- ల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, ఆదివారం నాడు గుమ్మలక్ష్మీపురం తన క్యాంప్ కార్యాలయంలో ఆ చెక్కును ఆమె అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకుల మరియు.కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ధాబా ను ప్రారంభించిన ప్రభుత్వ విప్.

**గుమ్మలక్ష్మీపురం మార్చి. 9 పెన్ పవర్.**
పి. లేవిడి లో కొత్తగా నిర్మించిన కాజా రెస్టారెంట్ ధాబా ను ఆదివారం నాడు,ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక. జగదీశ్వరి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయటం జరిగింది.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాబా పరిసరాలను, వంటగదిని, మరియు ఇతర ఏర్పాట్లును చూసి చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతే కాకుండా అక్కడ ఏర్పాటు చేసిన వంటకాలను తిని వాటి యొక్క రుచిని ఆస్వాదించారు. అనంతరం వారి యొక్క వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగాలని ఆశీర్వాదం పలికేరు .ఈ కార్యక్రమంలో ధాబా నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మార్చి 9** :విజయనగరం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో ఇకపై యధావిధిగా ప్రతీ సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'పబ్లిక్ గ్రీ వియన్స్ రిడ్రసల్ సిస్టం'ను నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 9న ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తయి, ఎన్నికల కోడ్ ముగియడంతో ఇకపై యధావిధిగా ప్రతీ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ వకల్ జిందల్ తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 10 న పోలీసు కార్యాలయంలో 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్ర సల్' సిస్టం'ను తిరిగి నిర్వహిస్తున్నట్లు, ప్రజ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09.**అల్లూరి జిల్లా హుకుంపేట పంచాయతీ దాలిగుమ్మడి గ్రామంలో ఏప్రిల్ నెలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవల సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది ఈ క్రికెట్ టోర్నమెంట్ కి హుకుంపేట పంచాయతీ సర్పంచ్ పూర్ణిమ చేతులు మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో సర్పంచ్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో అందరూ బాగా ఆడాలి మన జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని ఆమె తెలిపారు. పాల్గొన్నా ఇరు జట్లు కు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమేశ్ హుకుంపేట వైస్సార్సీపీ మండలం అధ్యక్షులు అనిల్,స్పోర్ట్స్ ఆర్గనైజెషన్ సభ్యులు చిన్నయ్య, విష్ణు,టీచర్ మధు,పేసా సభ్యులు గణేష్,వెంకట్, గ్రామస్తులు తిలక్,రాము, మాలన్న తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ కోసం 80 బ్యాంకు ఎకౌంటులు

- అకౌంట్లో సుమారు 178 కోట్లు ట్రాన్సక్షన్ జరిగి నట్టు గుర్తింపు
- క్రికెట్ బెట్టింగ్ కేసులో ప్రధాన ముద్దాయి అరెస్ట్
- ముద్దాయి ద్వారా మరి కొంతమంది బుకీల కీలక సమాచారం
- బెట్టింగ్ జూదగాళ్లను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తాము



**క్రైమ్ బ్యూరో , పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 9.** :క్రికెట్బెట్టింగ్ ముఠా కార్యకలాపాలు వైజాగ్ సిటీ లోనిర్వహిస్తున్నారు,అను సమాచారం మేరకు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మరి యు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో సిటీటాస్కోర్సుటియు సైబర్క్రైమ్పోలీస్వారు సమిష్టిగా పెదవాల్తేర్, డాక్టర్స్ కాలనీ గాయత్రీ టవర్స్ వద్దక ఇంటిపై రైడ్ నిర్వహించి ఆస్టి న్ మరియు ఆన్లైన్క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు న్నఒక బూకీని పట్టుకున్నారు,మరియు అతని వద్దనుండి ఒక ల్యాప్టాప్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వాటిని పరిశీలించి బెట్టింగ్ కోసం ఉపయోగిస్తున్న 80 బ్యాంకు ఎకౌంటులను గుర్తించి ఉన్నారు, వాటిలో ఉన్న టువంటి సుమారు 45 లక్షలు రూపాయలు ఫ్రీజ్ చేసినారు మరియు అందులో బ్యాంకు నుంచి సమాచారం అందుకున్న కొన్ని అకౌంట్లను పరి శీలించగా సుమారు 178 కోట్లు ట్రాన్సక్షన్ జరి గినట్టు గుర్తించడం జరిగింది ఇంకా కొన్ని అకౌం ట్ యొక్క సమాచారం రావలసి ఉన్నది. ఈ అకౌంట్స్ లో చాలా వరకు మ్యూల్ అకౌంట్స్ ఉన్నట్టు గుర్తించారు.
ఈ కేసు తదుపరి దర్యా ప్తులో భాగంగా మార్చి 8 తేదీన ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రధాన ముద్దాయి అయి న తాడి వీధి రామలయం గుడి దగ్గర మహారా జిపేట, అల్లి అమ్మపేట, అల్లిపురం, విశాఖప ట్నం క్రికెట్ బూకీ ని సాంకేతిక పరిజ్ఞానంతో చా కచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి ఆదివారం రి మాండ్ కి తరలించడం జరిగింది.ఈ ముద్దాయి , కమిషన్ కోసం క్రికెట్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారికి మరియు క్రికెట్ బెట్టింగ్ ఆడేవారికి మ ధ్యవర్తిగా ఉండి, లావాదేవీలు జరుపుతూ ఉం టారు. ఈ ముద్దాయి ద్వారా మరికొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల గురించి సమా చారం వెలుగులోకి వచ్చింది, వారిని మరియు బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాళ్లను ప్రత్యే క బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని పత్రిక ప్రకటన ద్వారా తెలియచేస్తున్నాము.

# జైల్లో ఆదివాసి ఖైదీల మరణాలపై హెూంమంత్రి స్పందించాలి





- జైల్లో మృతి చెందిన గొల్లోరి కేశవరావు కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- కేశవరావు మరణం పై కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి.
- బాధ్యులైన పోలీసు అధికారులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ, క్రిమినల్ కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలి.
- లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్.

**మార్చి. 9 పెన్ పవర్.**విశాఖపట్నం సెంట్రల్ జైల్లో ఆదివాసి ఖైదీల వరుస మరణాలపై రాష్ట్ర హెూంశాఖమంత్రి అనిత స్పందించాలని ఆదివాసీ గిరిజన సంఘం నేత, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ.. మండలంలో గల బాబుసాల పంచాయితీ, దోమెక్ లడి గ్రామస్థుడు గొల్లోరి కేశవరావు (35) ను గతంలో దొంగల ముఠా మాదిరిగా పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలకు గురి చేశారని, ఏమైందో గాని చివరికి ఆయన సెంట్రల్ జైల్లో మృతి చెందరని అన్నారు. కేశవరావు నిరుపేద పివిటిజి కుటుంబానికి చెందినవాడని, భార్య, ఐదుగురు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారని, కుటుంబ పోషణ నిమిత్తం వారి గ్రామంలోనే రోజు వారి కూలి పనులు చేస్తుండే వారన్నారు. గత నాలుగు నెలల క్రింద గంజాయి అనుమానితుడుగా భావించి విశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంటిలో నుండి అపహరించి తీసుకొని వెళ్లి కేసు నమోదు చేసి జైల్లో పెట్టి విచారణ పేరుతో చిత్రహింసలు పెట్టి అనారోగ్యం పాలుచేశారన్నారు. కేశవరావుకు మూడు నెలలు క్రితం బెయిలు వచ్చిన డబ్బులు లేక వాయిదా పడిందని, కుటుంబ సభ్యులు కూడ డబ్బులులేకపోవడంతో ములాఖత్ కి వెళ్ళలేదన్నారు. ఆరోగ్యం బాగాలేదని కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని, అప్పు చేసి ములాఖత్ కోసం మృతుడు తండ్రి, అన్నయ్య గురువారం విశాఖ వెళ్లితే జైల్లో లేడని, కెజిహెచ్ లో ఉన్నారని జైలు అధికారులు చెప్పి పంపించారని, అక్కడ వెళ్ళిచూస్తే మరణించి ఉన్నారని మృతుడు అన్నయ్య తెలిపారన్నారు. వివిధ కేసులో జైల్లో ఉన్న ఆదివాసీలు గత 9 నెలలుగా ఐదు గురు మృతి చెందారని, విచారణ పేరుతో పోలీసులు చేసే చిత్ర హింసలకు మృతి చెందరా? అనారోగ్యంతో చెంది మృతి చేందరా? అనేది తెలియవలసి ఉందని అన్నారు. దీని పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిగ్గుతేల్చి బాధ్యు ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఖైదీలు మృతి పై కూటమి ప్రభుత్వం, రాష్ట్ర హెూం మంత్రి అనిత సమాధానం చెప్పాలని, దీని పై గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షలు అమలు చేయాలి తప్ప పోలీసులు చిత్ర హింసలు చేసి చంపడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. పోలీసుల ఓవరాక్షన్ వల్లే అనారోగ్యం వచ్చినా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మృతుల ఆరోగ్య పై శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్న పోలీసు అధికారులపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ, క్రిమినల్ కేసు నమోదు చేసి కట్టినంగా శిక్షించాలన్నారు. కేశవరావు కుటుంబాన్ని ప్రభుత్వం బాధ్యత వహించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీని పై కేంద్ర, రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ లు మానవ హక్కుల సంఘాలు కేసును సుమోటోగా స్వీకరించి దర్యాప్తు చేయాలని చేశారు. ఈ కార్యక్రమంలో బాబుసాల, లక్ష్మీపురం పెసా కమిటీ సభ్యులు పి.దళపతి, వి.నీలకంఠం, కె.మల్లేష్ , బాబుసాల సర్పంచ్ తనయుడు ప్రసాద్, గ్రామస్తులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 9 :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో 91వ వార్డులోని నాయుడు క్వార్టర్స్ నివాసి అయినటువంటి అవధానాల శ్రీకాంత్ కు రూ. 1,22,229లు, లక్ష్మీనగర్ నివాసి అయిన గరికిన లింగేశ్వరరావుకు రూ.2,86,696లు, ఇందిరానగర్ లో నివసిస్తున్న పూర్ణ గాయత్రికి రూ.1,62,306లు, కోరాడ ఆనంద్ కుమార్ కు రూ.1,04,205లు, చాకలిగడ్డ ప్రాంత నివాసి అయినటువంటి కంటి మహంతి విరూప్ కు అత్యధికంగా రూ.3,65,080లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారపల్లి సత్తిరాజులు, నరువ అనూష స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీ తోటపాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







అధునాతన విద్యుత్ దీపాలు కొరకు జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి మంజూరు

**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 9 :** పశ్చిమ నియోజకవర్గం 91వ వార్డ్ బాజి జంక్షన్ లో వేసియున్న శ్రీ తోటపాలమ్మ అమ్మవారి వార్షిక పరస సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబుతో కలిసి అమ్మవారిని 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దర్శించుకున్నారు. అనంతరం జీవీఎంసీ 90వ వార్డ్, లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ లోని ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సబ్ స్టేషన్ అనుకోని ఉన్న జీవీఎంసీ పంచతత్వ పార్క్ లో విద్యుత్ దీపాలు లేక వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. దీనిపై స్థానిక పంచతత్వ పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు స్థానిక కాలనీ వాసులు సమస్యను వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు దృష్టికి తీసుకెళ్లి పార్క్ లో అధునాతన విద్యుత్ దీపాలు కొరకు రూ.15.22 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నదులు మంజూరు చేయించారు. అంతేకాకుండా నేడు పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు కాలనీ సమక్షంలో ప్రత్యేక పూజలు అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. అలాగే బాజి జంక్షన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విష్ మార్ట్ నూతన డ్రై క్లీనింగ్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ విద్యుత్ వర్క్స్ ఏ ఈ సత్య సిరి, జీవీఎంసీ విద్యుత్ వర్క్స్ ఇన్స్పెక్టర్ సంతోషి, పంచతత్వ పార్క్ అభ్యర్ది అసోసియేషన్ అధ్యక్షులు పంచదార్ల శ్రీధర్, స్థానిక శ్రీనివాస్ నగర్ నాయకులు సీతారాం, శ్రీ కుమార్, రెడ్డి కామేష్, రెడ్డి దేవి, స్థానిక యువత పంచ దార్ల హరి గోపాల్, బొంతు సురేష్, తేజ, కనక రావు, అపోలో రమణ, కరుణ కుమార్, రమేష్, నరేష్, సహదేవుడు, తెలుగుదేశం నాయకులు నరవ పైడి రాజు, పిల్లల మాణిక్యం, కార్పొజ్జి రమణ, ఎం వి శ్రీను పట్నాయక్, గాదు వెంకట లక్ష్మీ, కార్పొజ్జి జ్యోతి, పోతల సతీష్, పాలక సత్య వేని, కళ్యాణి, దుద్దు కనక రాజు, తోటపాలమ్మ అమ్మవారి సేవా సంఘం పలివెల్లి శంకర్ రావు గారు, మాజీ అధ్యక్షులు నీలా ఈశ్వర్ రావు, ఉప్పటి శివ, జనసేన నీలా వర్మ, అనకాపల్లి రాజు, ప్రతాప్, భవాని, గౌరి శంకర్, శేఖర్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 9 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం, ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన జరిగింది. స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కళ్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాద స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# మార్చి 14న సత్తమ్మ తల్లి.. మరిడిమాంబ వార్షిక జాతర



**తీర్థ మహోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు**

**భక్తులు కు అన్నదానము, ప్రసాద వితరణ**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 9 :** సింహాద్రి అప్పన్న సోదరి,14 గ్రామాలు ప్రజల పొలిమేర దేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ సత్తమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి వార్షిక జాతర ఈనెల 14న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకట్రావులు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో అమ్మ వారి వార్షిక జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై వీరు చర్చించారు. ఆరోజు తెల్లవారుజామున అమ్మవారి ని సుప్రభాత సేవతో మేలుకొలిపి, ఆరాధన గావిస్తామన్నారు. అలాగే భక్తులందరికీ అమ్మవారి దర్శన భాగ్యం సులభతరముగా కల్పించడము జరుగుతుందన్నారు.. ప్రసాద వితరణ అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకొని ఆరోజు పెద్ద ఎత్తున తీర్థ మహోత్సవం కార్యక్రమాన్ని కూడా జరిపిస్తున్నట్లు వీరు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్తు, పూల అలంకరణలతో అందంగా తీర్చిదిద్దను న్నట్లు చెప్పారు. కావున ఆయా గ్రామాల భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ముడుపులు, మొక్కు బడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు జాయింట్ సెక్రెటరీ బలిరెడ్డి శ్రీనివాసరావు . వ్యాపారవేత్త కృష్ణా రెడ్డి, స్థానికులు సేనాతి మూల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 9 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన







- **సత్య సాయి భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహణ**
- **రక్తదానం ప్రాణదానంతో సమానం కార్పొరేటర్లు**

**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 9 :** నియోజకవర్గం, సుజాతనగర్ శ్రీ సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి దాతలు నుంచి విశేష స్పందన లభించింది. ఆనంద సాయి మందిరంలో విక్టోరియా ఆసుపత్రి సౌజన్యంతో డాక్టర్ యు. జీవన్ సంతోష్ కుమార్, పలువురు వైద్యులు నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరం ద్వారా సుమారు 50 యూనిట్ లు రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు సేనాపతి వసంత శంకర్రావు, ముమ్మన దేవుడు, సత్యసాయి ఆనంద నిలయం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన నాయకులు కంచిపాటి మధు తదితరులంతా ఈ శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. అనంతరం సర్టిఫికెట్ లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. సత్య సాయి భక్త బృందం నిర్వహిస్తున్న రక్త దాన శిబిరాలు, అధ్యాత్మిక సేవా కార్యక్రమంలు ఎంతో అభినందనీయం అన్నారు. సత్యసాయి భక్తులు చేస్తున్న సేవలు ఎంతోమందికి ఆదర్శనీయం అని కొనియాడారు. కమిటీ సభ్యులు బి. జ్యోతి, ముక్క గోపి, పి. తాతారావు, టి.సీతా రామయ్య, సి హెచ్ శ్రీనివాసరావు, సి హెచ్ రవి శంకర్ తో పాటు పెద్ద ఎత్తున రక్త దాతలు పాల్గొన్నారు..

# పలువురు ఎమ్మెల్యేలను కలిసిన సింహాచలం దేవస్థానం ఈవో







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 9 :** శ్రీ వరాహాలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం కార్యనిర్వాహణాధికారి కె .సుబ్బారావు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును, విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ను మరియు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. వీరికి స్వామివారి శాలువాతో సత్కరించి, స్వామివారి జ్ఞాపక ప్రసాదాలను అందజేశారు. వీరితో దేవస్థానం ఏఈఓ ఎన్ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం 19వ వార్షికోత్సవం





**గాజువాక పెన్ పవర్, మార్చి 08:** పారిశ్రామిక ప్రాంతం అసెక్టర్ - 3 లో కొలువైయున్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం 19వ వార్షికోత్సవ సందర్భంగా కమిటీ వారి ఆహ్వాన మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం లక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు అత్యంత వైభవంగా అంకురార్పణ కార్యక్రమం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 9 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, కొండపైన గంగధార వద్ద గల శ్రీ సీతారామ స్వామివారి దేవాలయము నందు మార్చి పదిన పాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున సాయంత్రం 5.00 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవముగా జరుగును. కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఆదివారం సాయంకాలం అంకురార్పణ కార్యక్రమం వేద పండితులు అర్చకులు అత్యంత వైభవంగా జరిపించారు.

# పోర్టు ఉద్యోగులకు ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం సమంజసమా

- **పోర్టు హాస్పిటల్ సొంత నిధులతో అభివృద్ధి చేయాలి**
- **160 వ రోజు-సిఐటియు పోర్ట్ యూనియన్ వి ఎస్ పద్మనాభ రాజు.**




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 9 :**ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు లాభాలు సంపాదిస్తున్న పోర్టు ఉద్యోగులకు ఆరోగ్యా న్ని వ్యాపారం చేయటం సమంజసం కాదు. ఈ సంవత్సరం సుమారు 800 కోట్లు లాభాలు వ చ్చాయి దాంట్లో నాలుగో వాటా ఖర్చుపెట్టిన హా స్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బందిని నియ మించవచ్చు. ఈ రకంగా ఆలోచించకుండా ప్రై వేట్ వాళ్ళకి ధారాధాతత్వం చేయాలని ఆలో చించడం చాలా దుర్మార్గమైన చర్య.పోర్టు యా జమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణ యం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరిం చారు.

ఈ కార్యక్రమంలో కే సత్యనారాయణ, జె.సత్య నారయణ,బి.జగన్ రామలింగేశ్వరరావు,రాఘ వులు,నాయుడు,సిహెచ్ శ్రీనాదరావు తదితరు లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయాన్ని

- **భీమిలి ఎమ్మెల్యే గంటా చెక్కుల పంపిణీ**
- **పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న గంటా**



**భీమిలి, పెన్ పవర్, మార్చి 9 :**భీమిలి నియోజకవర్గంలోని ఏడుగురు లబ్ధి దారులకు రూ. 15.91 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని తన కార్యాలయంలో ఆదివారం అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న జీ.వీ.ఎం సీ 8 వ వార్డుకు చెందిన గెడ్డం ప్రణీత్ కు రూ. 5.36 లక్షలు, జక్కంపూడి రేణుక కుమారునికి రూ. 5 లక్షలు, తగరపువలసకు చెందిన మాదా బత్తుల ఉమా కృష్ణవేణికు రూ. 2 లక్షలు, మీసా ల ప్రసాద్ కు రూ. 40 వేలు, ఆనందపురం మం డలం ఆనందపురం గ్రామానికి చెందిన శెట్టి ఎర్రి నాయుడుకు రూ. 1.65 లక్షలు, చందక గ్రామా నికి చెందిన లొడగల జాస్మిన్ విజయ్ యాదవ్ కు రూ. లక్ష, జీవీఎంసీ 5 వార్డుకు చెందిన శరగ డం నిహారికకు రూ. 44 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు తగ్గట్టు పని చేస్తూ వారి మన్ననలు పొందుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొప్పల రమేష్,, చెట్టుపల్లి గోపి, చిన్న గోపి, మంగాదేవి, మొల్లి లక్ష్మణరావు,నాగోతి సత్యనారాయణ, తమ్మిన సూరిబాబు, పిట్టా సురేష్,పాండ్రంగి అప్పలరాజు, అంగటి రాము,ఎస్.రామారావు, మీసాల సత్యనారాయణ, తదితరులు పాల్గొ న్నారు.

# కరకపాడులో శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం






**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 9.** మండలంలోని కరకపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం నుండి జరగనుంది. గ్రామస్తులు భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ మహాగణపతి, జాంబవంతుడు విగ్రహాలతో పాటు 21 అడుగుల భారీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని బుధవారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు ప్రతిష్టించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం గణపతి పూజ, హోమ శాల ప్రవేశం, తదితర క్రతువులు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# నందిగూడెంలో ప్రారంభమైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 9.** మండలంలోని నందిగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ శివారులో పాప చెరువు గట్టు వద్ద ఉన్న ఈ అమ్మవారి ఆలయం భక్తులకు నిలయంగా మారింది. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి గా కొలవబడు తున్న ఈ ఆలయాన్ని గత 80 ఏళ్ల కిందట రేగులకుంట గ్రామానికి చెందిన ఒక భక్తుడు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ ఆలయం వద్ద ప్రతి ఏట ఐదు రోజులు పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ గా మారింది. గత కొన్ని ఏళ్ల కిందట ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉండేది. గోపాలపురం మండలంలోని భక్తులతో పాటు కొయ్యలగూడెం, దేవరపల్లి, తాళ్లపూడి, పోలవరం మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునేవారు. ఆలయం వెనుక భాగంలో ఉన్న పాప చెరువు తీరంలో అధిక విస్తీర్ణంలో తుమ్మ తదితర చెట్లు ఉండేవి. సుదూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలపై భక్తులు గూడు ఏర్పాటు చేసుకొని ఈ ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చేవారు. అక్కడ ఉన్న శ్రీ కనకదుర్గమ్మ, పెద్దింట్లమ్మ అమ్మవార్ల ఆలయాలకు వచ్చి మొక్కు బడులు చెల్లించుకొని ఎంపిక చేసుకున్న ప్రదేశాలకు వెళ్లి ఆహార పదార్థాలను తయారు చేసుకొని ముక్కులు చెల్లించిన మాంసాహారాన్ని అమ్మవార్లకు నైవేద్యంగా పెట్టి ఆరగించేవారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువుల దుకాణాలకు వెళ్లి తమకు కావలసినవి కొనుగోలు చేసుకుని సాయంత్రం అయిన తర్వాత తిరిగి ఇంటి ముఖం పట్టేవారు. నందిగూడెం దొండపూడి, గోపాలపురం, కొయ్యలగూడెం గ్రామాలకు మధ్యలో ఉంది. అది మారుమూల కు గ్రామం కావడంతో అక్కడ ప్రజలకు కావలసిన వస్తువులు సౌకర్యాలు సరిగా ఉండేవి కావు. అక్కడికి వచ్చి భక్తులు ఆలయ పరిసరాల్లో లభించే వస్తువులను కొనుగోలు చేసుకోవడంతో పాటు రాత్రి సమయాల్లో అక్కడ ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలను తిలికించేవారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి కాక గిరిజన గ్రామాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు త్రాగునీటి వసతులు కల్పిస్తున్నారు. గతంలో త్రాగునీరు లేక పాప చెరువు గట్టు క్రింద కాలువద్ద గోతులు తీసుకొని వాటిలో ఊట ఊరిన నీటిని తోడుకుని వెళ్లి అవసరాలకు ఉపయోగించుకునేవారు. రాను రాను ఆలయ పరిసరాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు. అక్కడ చేతి పంపు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం అది ప్రజల దాహార్తిని అవసరాలను తీరుస్తున్నది. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటాయి. అందుకే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.

# నేటి నుంచి యథావిధిగా పీజీఆర్ఎస్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 09 :-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) వినతుల స్వీకరణ కార్యక్రమం 10 వ తేదీ సోమ వారం నుంచి యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తెలిపా రు. ఎన్నికల కోడ్ కారణంగా గత కొన్ని వారాల నుంచి రద్దైన సంగతి తెలిసిందే.. కోడ్ ముగిసి న క్రమంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని పునః ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల, జిల్లా స్థాయి అధికారులు సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజల నుంచి వినతు లు తీసుకోవాలని ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి వినతుల స్వీకర ణ కార్యక్రమం మొదలవుతుందని, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు అందుబాటులో ఉం టారని, ప్రజలు వినతులు సమర్పించవచ్చని సూచించారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి -ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 9.** సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పార్టీ వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల గ్రామంలో స్వర్గీయ మళ్లీపూడి భాస్కరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు కోనేరు వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే మద్దిపాటి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి త్రాగునీటి ట్యాంకులు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. అభివృద్ధి లో దాతల సహకారం ఉండాలన్నారు. అనంతరం నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామ పొలాల్లోకి వెళ్లడానికి వీలుగా రైతులు నూతనంగా నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే వెంకట్రాజు, బాపిరాజులు కూటమి నాయకులతో కలిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.







- డాక్టర్ చంద్ర కిరణ్ బాబు, డాక్టర్ జ్యోతిర్మయి దంపతులు అందిస్తున్న సేవలు అభినందనీయం.
- ఆదర్శ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం.తదితరులు

**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 9:** మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ప్రముఖ వైద్యులు, బి. చంద్ర కిరణ్ బాబు, జ్యోతిర్మయి దంపతులు నూతనంగా నిర్మించిన ఆదర్శ ఆసుపత్రిని మాజీ మంత్రి, సీనియర్ వైసీపీ నాయకులు ముద్రగడ పద్మనాభం దంపతులు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దంపతులతోపాటు కాకినాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్ దంపతులు, ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు, కె.ఆర్. విజయ్ కుమార్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.చిర కాలంగా చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డాక్టర్ చంద్ర కిరణ్ బాబు, డాక్టర్ జ్యోతిర్మయి దంపతులు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని, ముద్రగడ పద్మనాభం, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, ఏ.వి రమణ,విజయబాబు, కాకినాడ శ్రీనివాసా నర్సింగ్ హోం అధినేత డాక్టర్ చంద్రారెడ్డి, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వెంకటరెడ్డి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఎం ఉషా ప్రియదర్శిని, డాక్టర్ రఘురాం శారద దంపతులు, డాక్టర్ రత్న కుమార్, డాక్టర్ జాన్ ప్రవీణ్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,పెంటకోట మూర్తి, మాజీ జెడ్పిటిసి తూము చినబాబు, ఆడారి బాబ్జి బాబ్జి, ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు అందే చిట్టి కొండ,పాలిక రాఘవ, వేగి సాంబశివ, గొల్ల బాబు, అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు, శరకణం భద్రం, వెలగా రమణ, పలువురు రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు, దైవ సేవకులు పాల్గొన్నారు.







## క్షేత్రస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాం

- 21 డివిజన్ అధ్యక్షులు మండపాక
- జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

**కాకినాడ. పెన్ పవర్ మార్చి 9 :** జనసేన పార్టీ నగర అధ్యక్షులు తోట సుధీర్ గారి ఆదేశాల మేరకు 21 డివిజన్ అధ్యక్షుడు మండపాక దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు చిక్కం సూరిబాబు మరియు 21 డివిజన్ కమిటీ నాయకులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ స్థానిక అమ్మవారి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి గౌరవ కాకినాడ సిటీ సమన్వయకర్త పీలా రామక్రిష్ణచే పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలను పంచి ఈనెల 14న జరగబోయే ఆవిర్భావ సభకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 21వ డివిజన్ అధ్యక్షులు మండపాక దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీ మరింత పుంజుకుంటుందని క్షేత్రస్థాయిలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుగ్గన బాబ్జి , 20 డివిజన్ అధ్యక్షులు బసవ నాగబాబు,వీర మహిళ శెట్టి దుర్గ, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## లెడ్ ప్రోగ్రాం లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 9:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం. నారాయణ స్కూల్లో స్టూడెంట్స్ లెర్నింగ్ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్. తాడేపల్లిగూడెం రామారావు పేట లోని నారాయణ స్కూల్ నందు నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు అకాడమిక్ ప్రోగ్రాం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ లో టీచర్ సహాయం లేకుండా తల్లితండ్రుల సమక్షంలో విద్యార్థులు తమ ప్రతిభనువారి తల్లితండ్రులు పిల్లల ప్రోగ్రెస్ ను ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం కల్పించారు. ఈ ప్రోగ్రాంను ఆర్ డి డిపార్ట్మెంట్ ప్యాట్రిక్ మేడం జిల్లా అంతా డిజైన్ చేసి స్కూల్లో అద్భుతంగా జరిపించారు. ఈ ప్రోగ్రాం లో మరియం మేడం, ఏజిఎం పి రామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్వీ సురేష్ టీచర్లందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. తల్లిదండ్రులు కూడా ప్రత్యక్షంగా పాల్గొనివారి వారి అనుభవాలను పంచుకున్నారు.

## ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పద మరణం: హొటల్ గదిలో మిస్టరీ!?



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ హొటల్ గదిలో ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పదంగా మరణించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె మరణానికి సంబంధించిన అనేక అనుమానాలు తలెత్తుతుండటం, భర్త, పిల్లలు అమెరికాలో ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఈ ఘటన గురువారం చోటుచేసుకోగా శనివారం వెలుగు చూడటం దీనిపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ఈ మహిళ ఎవరు?**

సీతమ్మధారకు చెందిన 48ఏళ్ల ఈ మహిళ అమెరికాలో స్థిరపడ్డారు. విశాఖకు చెందిన డాక్టర్ శ్రీధర్ (52) కూడా అమెరికాలోనే స్థిరపడ్డారు. వీరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మహిళ విశాఖకు రావటానికి కారణం ద్వారకానగర్‌లోని ఒక ప్రైవేటు స్థలాన్ని లీజ్ ఒప్పందం చేసుకోవడమే. శ్రీధర్ కూడా నెల క్రితమే విశాఖకు వచ్చి, హొటల్ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆమె కూడా అదే హొటల్ గదిలో ఉంటుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**శ్రీధర్ ఫిర్యాదు ఏమిటి?**

గురువారం మధ్యాహ్నం బాత్రూంలోని షవర్‌కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లుగా శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ సీఐ తెలిపారు. అయితే బాత్రూంలో ఉరి వేసుకున్న దాఖలాలు లేవని, ఆమె అనారోగ్యంతో మరణించినట్లు మరో స్టేట్ మెంట్ ఇచ్చారు. దీనిపై విచారణ జరిపే క్రమంలో డాక్టర్ శ్రీధర్ ఫోన్‌లో ఉన్న కొన్ని వీడియోలు బయటకు రావడం, వారిద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం అందడం మరింత అనుమానాస్పదంగా మారింది.

**ఆత్మహత్యా? హత్యా?**

ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నారా? లేక హత్యకు గురయ్యారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పోస్టుమార్టం టైంకి శరీరం ఉబ్బిపోయి ఉండటంతో పాటు, దుర్వాసన వస్తోందని మార్చురీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళ భర్త అమెరికా నుంచి విశాఖ రానున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరణానికి గల అసలు కారణం తెలియనుంది. ఈ సంఘటన విశాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పోలీసులు ప్రస్తుతం ఈ కేసును లోతుగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చేదాకా ఏ విషయంపైనూ తుది నిర్ణయానికి రావడానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. మహిళ మృతితోపాటు, ఆమెకు, శ్రీధర్ మధ్య ఉన్న సంబంధం, గొడవల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

దీనిపై పోలీసులు ఇప్పటివరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫస్ట్ ప్లేస్: ఏపీలో బీపీ కేసులు కోనసీమ జిల్లా.. షుగర్ లో క్రిష్ణా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో బీపీ పేషెంట్లు.. షుగర్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వీలుగా ఏపీలో మూడు సర్వేలు నిర్వహిస్తున్నారు. బీపీ.. షుగర్.. క్యాన్సర్ కు సంబంధించి ఏపీలో ఎంత మందిఇబ్బంది పడుతున్న వైనాన్ని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేల్లో రెండు సర్వేల ఫలితాలు వెలుగు చూశాయి. అందులో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి.ఈ రిపోర్టు ప్రకారం ఏపీలో 14.73 శాతం మంది బీపీతో.. 11.78 శాతం మంది షుగర్ తోనూ బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. బీపీలో కోనసీమ జిల్లా మొదటిస్థానంలో ఉండగా.. షుగర్ వ్యాధిలో క్రిష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లుగా గుర్తించారు. రాష్ట్రంలోని 18 ఏళ్లు దాటిన వారు 4.09 కోట్ల మంది ఉండగా.. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ వివరాలు బయటకు వచ్చాయి.ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రశ్నావళి ద్వారా కుటుంబ సభ్యుల వివరాల్ని సేకరించి.. పరీక్షలు చేస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని స్థానిక వైద్యాధికారి మరోసారి టెస్టులు చేసి నిర్ధారిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన సర్వేలో బీపీ.. షుగర్ కేసులు అధికంగా కోస్తా జిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గిరిజనులు ఎక్కువగా ఉండే అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలు ఈ ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు.ఉప్పు తక్కువగా తినేవారు.. శారీరక శ్రమ ఎక్కువగా చేసే ప్రజలు ఉన్న జిల్లాల్లో అనారోగ్య సమస్యలుతక్కువగా నమోదవుతున్నట్లుగా తేల్చారు. బీపీ ఎక్కువగా ఉన్న 5 జిల్లాల్లో కోనసీమ 19.3 శాతం.. క్రిష్ణా 18.5 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 18.1 శాతం.. ఏలూరు జిల్లా 17.4 శాతం.. బాపట్ల జిల్లా 16.6 శాతం ఉండగా.. బీపీతో బాధ పడుతున్న వారు తక్కువగా ఉన్న జిల్లాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా 7.6 శాతం.. కర్నూలు 7.6 శాతం.. అనంతపురం 7.8 శాతం.. శ్రీసత్యసాయి 7.9 శాతం.. పార్వతీపురం మన్యం 9.3 శాతం ఉన్నట్లుగా గుర్తించారు.షుగర్ లో టాప్ ఐదు జిల్లాల విషయానికి వస్తే క్రిష్ణా జిల్లా 14.9 శాతం.. బాపట్ల జిల్లా14.2 వాతం.. గుంటూరు 14.3 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 14 శాతం మంది బాధ పడుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో అతి తక్కువ షుగర్ కేసులు నమోదైన జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా 2.6 శాతం.. కర్నూలు జిల్లా 4.8 శాతం.. పార్వతీపురం మన్యం 5.4 శాతం.. సత్యసాయి జిల్లా 5.9 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. క్యాన్సర్ తో బాధ పడుతున్న వారి సర్వే ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారు. మరికొద్ది వారాల్లోనే వెల్లడి కానున్నాయి.

## తెలంగాణాలో బీఆర్ఎస్ కోరుకుంటున్నది అదేనా ?




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా అస్తిత్వమే సెంటిమెంట్. తెలంగాణా నినాదమే ఈ రోజుకు జనం గుండెల్లో బలంగా ఉంది. ఇపుడు తెలంగాణావాదులే పాలన చేస్తున్నారు. ఇబ్బందులు ఉండొచ్చు కానీ మా వాళ్ళు పాలిస్తున్నారు అన్న సంతృప్తి అయితే జనాలలో ఉంది. అలా తెలంగాణా వాదాన్ని రాజేసి బీఆర్ఎస్ పాతికేళ్ళ తన రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది.అందులో పదేళ్ళ పాటు అధికారాన్ని కూడా అనుభవించింది. ఇక 2000 నుంచి చూస్తే ఈ రోజు వరకూ బీఆర్ఎస్ అక్కడ ఉద్యమంలోనూ రాజకీయాల్లోనూ బలంగా ఉంది. బీఆర్ఎస్ ని పక్కన పెట్టి మాట్లాడేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. ఈ రోజున బీఆర్ఎస్ ఓటమి పాలు కావచ్చు కానీ అది నివురు గప్పిన నిప్పులా లోపల వేడి అలాగే ఉంది.ఏ సందర్భంలోనైనా తెలంగాణా వాదాన్ని ప్రజ్వరిల్లచేసి దానితో మళ్ళీ అధికారం అందుకోవచ్చు అన్నదే బీఆర్ఎస్ ఆలోచన. ఇక తెలంగాణా రాజకీయ క్షేత్రంలో చూసుకుంటే ప్రధానంగా మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ఎస్, అలాగే విపక్షంలో రెండవ ప్లేస్ లో ఉన్న బీజేపీ. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాషాయం పార్టీ రెండు సీట్లు గెలిచి సత్తా చాటింది.దాంతో బీజేపీలో ఎక్కడ లేని ధీమా కనిపిస్తోంది. ఈసారి తాము తప్పకుండా అధికారంలోకి వస్తామని అంటోంది. అయితే ఉత్తర తెలంగాణాలో బీజేపీకి బలం ఉంది. కానీ మొత్తం తెలంగాణా అంతటా లేదు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణాలో బీఆర్ఎస్ కి పట్టుంది. అలాగే కాంగ్రెస్ కి రూరల్ బెల్ట్ లో గట్టి పట్టు ఉంది. ఈ క్రమంలో బీజేపీ ఈ కూడా తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే బీజేపీ దీని కోసం ఎన్డీయే కూటమిని తెలంగాణాలోనూ కట్టాలని చూస్తోంది అని వార్తలు వస్తున్నాయి.

అంటే ఏపీలో మాదిరిగా టీడీపీ, జనసేనలను కలుపుకుని ముందుకు వెళ్ళాలని చూస్తోందని అంటున్నారు. అంటే ఈ మూడు పార్టీలూ కలిస్తే బలంగా నిలిచి తెలంగాణాలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ని గద్దె దించవచ్చు అన్న ఆలోచన అన్న మాట. ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీయే కూటమి ఫార్ములా తెలంగాణాలోనూ వర్కౌట్ అవుతుందని కమలనాథులు నమ్ముతున్నారు.పైపెచ్చు చంద్రబాబు రాజకీయ వ్యూహాలు పవన్ కళ్యాణ్ గ్లామర్ కలసి ఎన్డీయే కూటమిని అక్కడ పవర్ లోకి తెస్తాయని లెక్క వేస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే ఈ పొత్తులు కుదిరి తెలంగాణాలో తెలుగుదేశంతో బీజేపీ చేతులు కలిపితే అది రాజకీయంగా కమలానికి ఎంతవరకూ ప్లస్ అవుతుంది అన్న చర్చ కూడా ఉంది.ఎందుకంటే 2018లో కాంగ్రెస్ టీడీపీ పొత్తు పెట్టుకున్నాయి. అయితే అప్పట్లో కేసీఆర్ ఆంధ్రా వాళ్ళ పెత్తనం అంటూ ఊరూ వాడా తిరిగి మరీ కాంగ్రెస్ అవకాశాల మీద చావు దెబ్బ కొట్టారు. ఆ విధంగా సెంటిమెంట్ పండి రెండోసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చింది. మరి ఇపుడు బీజేపీ టీడీపీ చేతులు కలిపితే కేసీఆర్ కానీ బీఆర్ఎస్ నేతలు కానీ చూస్తూ ఊరుకుంటారా అన్నదే చర్చగా ఉంది.ఇప్పటికే గోదావరి క్రిష్ణా నీళ్ళు దోచుకునిపోతున్నారు అని ప్రచారం చేస్తూ వచ్చిన వారు అక్కడ టీడీపీ బీజేపీ దోస్తీని జనంలో పెట్టి మరీ సెంటిమెంట్ ని బయటకు తీస్తారు అని అంటున్నారు. ఇక బీజేపీ కూటమి కట్టి అధికారం కోసం దూకుడు చేస్తే హిందూ ఓట్ల పోలరైజేషన్ సంగతేమో కానీ మైనారిటీ ఓట్లు పోలరైజ్ అవుతాయి. అవి కాంగ్రెస్ ని దించాలనుకుంటే మరో బలమైన పార్టీగా బీఆర్ఎస్ వైపు మళ్ళే చాన్స్ ఉంటుంది అని అంటున్నారు.అంటే బీజేపీ కనుక తెలంగాణాలో ఎన్డీయే స్థాపనకు నడుం బిగిస్తే మాత్రం గులాబీ పార్టీకి రాజకీయంగా ప్రాణం లేచివచ్చినట్లే అని అంటున్నారు. అయితే ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో తెలియదు. బీజేపీ సొంతంగా ఎదుగుతోంది. కొంత అనుకూల వాతావరణం ఉంది. ఈ నేపథ్యంలో టీడీపీతో దోస్తీకి తెర తీస్తుందా దానికి స్థానిక బీజేపీ నేతలు అంగీకరిస్తారా అన్నది కూడా చర్చగా ఉంది.

## సిక్కోలు, అమరావతికి ఎయిర్ పోర్టు చంద్రబాబు మాస్టర్ ప్లాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఎయిర్ కనెక్టవిటీ పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పార్టీకే చెందిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు కేంద్ర విమానయానశాఖ మంత్రిగా ఉండటంతో తన ఆలోచనలకు కార్యరూపం తీసుకువస్తున్నారు. ఇప్పటికే భోగాపురంలో అంతర్జాతీయ విమానశ్రయ పనులు చేస్తుండగా, కుప్పం, ఓర్వకల్లులోనూ విమానశ్రయాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. వీటికి అదనంగా కొత్తగా శ్రీకాకుళం, రాజధాని అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సన్నాహాలు మొదలయ్యాయి. దీంతో ఎయిర్ కనెక్టవిటీపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. నవ నగరాల కాన్సెప్ట్ తో ఓ ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్న ప్రభుత్వం కొత్త రాజధానికి అన్నిరకాల రవాణా మార్గాలు ఉండాలని భావిస్తోంది. అయితే రాజధానికి కాస్త దూరంలో ఉన్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్నే రాజధానికి వాడుకోవాలని తొలుత భావించారు. అయితే ఈ విమానశ్రయం రాజధాని ప్రాంతానికి 30 కిలోమీటర్లు దూరం ఉండటంతో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో రాజధాని ప్రాంతంలోనే కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. అదేవిధంగా రాష్ట్రానికి ఓ మూలన ఉండే శ్రీకాకుళం జిల్లాలోనూ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తీర ప్రాంత అభివృద్ధితోపాటు టూరిజం రంగం పుంజుకుంటుందని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, పక్కనే ఒడిశా రాష్ట్ర వాసులకు ఈ ఎయిర్ పోర్టు ఉపయోగపడుతుందని సర్కారు ఆలోచిస్తోంది.దీంతో శ్రీకాకుళం, అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థికపరమైన లోటుపాట్లు తెలుసుకోవాలని భావించింది. ఇందుకోసం నివేదిక తయారు చేసేందుకు అవసరమైన కన్సల్టెంట్ల నియామకానికి టెండర్లు ఆహ్వానించింది. ఈ నెల 21లోగా ఆన్ లైన్ లో టెండర్లు దాఖలు చేయాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఓ ప్రకటన జారీ చేసింది. ఈ నెల 24 టెక్నికల్ బిడ్స్, 27న ఫైనాన్సియల్ బిడ్స్ తెరవనున్నారు. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అవసరమో కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో స్పష్టం చేసింది.శ్రీకాకుళం జిల్లాలో నిర్మించనున్న విమానాశ్రయాన్ని శ్రీకాకుళం నగరానికి 70 కిలోమీటర్ల దూరంలోని ఈశాన్య దిశలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు చెబుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి, పక్కనే ఉన్న పలాస నియోజకవర్గాల మధ్య విమానశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. టెక్కలి గ్రానైట్ వ్యాపారానికి, పలాస జీడిపప్పు వ్యాపారానికి ప్రసిద్ధి. అంతేకాకుండా ఈ రెండు నియోజకవర్గాలతోపాటు ఆ పక్కనే ఉండే ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సముద్ర ఉత్పత్తులు లభ్యమవుతాయి. దీంతో ఆ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మిస్తే కలిగే లాభనష్టాలపై నివేదిక ఇవ్వాలని కన్సల్టెన్సీ సంస్థలను ప్రభుత్వం కోరుతోంది. భవిష్యత్తు అవసరాలను గుర్తించి 35 ఏళ్లకు సరిపడా రన్ వేల నిర్మించేలా మాస్టర్ ప్లాన్ ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎయిర్ క్రాఫ్ట్ పార్కింగు స్టాండులు ఎన్ని ఉండాలి? ప్యాసింజర్, కార్గో టెర్మినళ్లు ఎలా ఉండాలి? అనే అంశాలపైనా నివేదిక ఇవ్వాలని కోరింది. విమానాశ్రయాలకు ఎంత భూమి అవసరం, ఇతర మార్గాల్లో ఆదాయం వచ్చేందుకు ఎంత భూమి అవసరం? తదితర సమస్త సమాచారం కన్సల్టెన్సీలు సూచించాల్సివుంటుంది.

## మోడీ వారసుడిని కాను....అక్కడికే పోవాల్సిందే !




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆయన అనూహ్యంగా దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ కి సీఎం అయ్యారు. ఇక ఒకసారి కాదు రెండుసార్లు పార్టీని గెలిపించారు. పాలనలో తనదైన శైలిని తీసుకుని వచ్చారు. బుల్డోజర్ తో అవినీతిని పెకిలించే సీఎం గా పేరు పడ్డారు. గ్యాంగ్ స్టర్స్ కన్నెర్ర అయ్యారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీలేని ధోరణితో దూకుడుగా వెళ్ళారు.బీసీలు ఇతర బడుగులు అధికంగా ఉన్న చోట మైనారిటీల రాజకీయ పలుకుబడి బలంగా ఉన్న చోట ఒక అగ్ర వర్ణ సీఎం అందునా హిందూత్వ భావజాలం కలిగిన బీజేపీ నుంచి వచ్చి ఏకంగా పదేళ్ళ పాటు సీఎం గా చేయడం అంటే మాటలు కాదు. పైగా ఆయనకు మంత్రిగా కూడా అనుభవం లేదు. సీఎం కాకముందు ఎంపీగా పనిచేశారు అంతే.ఆయనే యోగీ ఆదిత్యనాథ్. రీసెంట్ గా ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళ నిర్వహించి మరీ అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆధ్యాత్మిక జాతరను సక్సెస్ ఫుల్ గా నిర్వహించడం ఆయనకే చెల్లింది. ఏకంగా 70 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని పెద్దగా వివాదాలు లేకుండా నిర్వహించిన యోగీ ఆదిత్యనాథ్ దేశంలో కీలక నేతగా ఉన్నారు.మరీ ముఖ్యంగా బీజేపీలో ఆయన ప్లేస్ ఏది అంటే ప్రధాని నరేంద్ర మోడీ తర్వాత అని చెబుతారు. నరేంద్ర మోడీ కనుక తప్పుకుంటే బీజేపీలో హిందూత్వ భావజాలంతో మోడీ కంటే ఎక్కువ రెట్లు పార్టీని ముందుకు తీసుకునిపోయే సత్తా యోగికే ఉందని అంతా నమ్ముతారు.ఇదిలా ఉంటే యోగీ ఆదిత్యనాథ్ తాజాగా ఇండియా టుడే కాంక్లేవ్ లో పాల్గొన్నారు. ఆయన మీద అనేక ప్రశ్నలను యాంకర్ సంధించినపుడు కూల్ గానే జవాబు చెప్పారు. రాజకీయంగా కీలకమైన ప్రశ్నలు వేసినపుడు తడబాటు పడకుండానే ఆయన జవాబు చెప్పడం విశేషం.ఇంతకీ ఆయనను అడిగిన క్లిష్ట ప్రశ్న ఏంటి అంటే మోడీ వారసుడు మీరే కదా అని. దానిని ఆదిత్యనాథ్ జవాబు చూస్తే సంచలనంగానే ఉంది. తాను ఎవరికీ వారసుడిని కాదు అని ఆయన చెప్పేశారు. అంతే కాదు తాను గోరఖ్ పూర్ మఠం నుంచి వచ్చాను మళ్ళీ తాను అక్కడికే పోతాను అని తేల్చేశారు.అంటే తాను అనుకున్న ప్రజా సేవ చేసిన తరువాత తిరిగి ఆధ్యాత్మికత వైపే మళ్ళాలన్నదే యోగీ ఆదిత్యనాథ్ ఆలోచనగా ఉంది అని అంటున్నారు. దాదాపుగా యాభై ఏళ్ళకు చేరువ అయిన ఈ యూపీ సీఎం కి రాజకీయాల పట్ల కంటే సమాజ సేవ పట్ల ఆసక్తి ఉంది. అంతే కాదు సనాతన ధర్మం మీద అనురక్తి ఉంది. ఆయన వీర హిందూత్వ గా గుర్తింపు పొందారు. ఆయన సీఎంగా ఉండబట్టే బీజేపీకి యూపీలో పలుకుబడి బాగానే ఉంది. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సీట్లు తగ్గినా బీజేపీకి పట్టుందని ఉప ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.ఒక చేత్తే ఎస్పీని మరో చేత్తో బీఎస్పీని నిలువరిస్తూ బీజేపీని బలోపేతం చేస్తున్న యోగీ ఎప్పటికైనా ఈ దేశానికి ప్రధాని అవుతారని కాషాయం పార్టీలో అత్యధికుల మాట. ఇక ఆరెస్సెస్ మద్దతు కూడా ఆయనకు ఉంది. ఈ దేశ ప్రధానులు అంతా యూపీ నుంచే ఎక్కువగా వచ్చారు. ఆ విధంగా చూసినా అత్యధిక ఎంపీ సీట్లు ఉన్న యూపీ నుంచి యోగీ సీఎం కావడం అంటే అది కష్టమేనీ కాదు.పైగా బీజేపీలో ఇమేజ్ ఉన్న నాయకుడు జనాకర్షణ కలిగిన నేతగా యోగీ ఉన్నారు. ఆజన్మ బ్రహ్మచారి అయిన ఆయన నిస్వార్థంగా ప్రజా సేవలో ఉన్నారు. కుటుంబం బంధాలు లేవు, అవినీతి లేదు, ఈ దేశంలోని ప్రజలకు ఇవే కావాల్సింది. బీజేపీ చేతిలో ఉన్న తురుపు ముక్క యోగీ ఆదిత్యనాథ్ అని అంటారు. అయితే ఆయన మాత్రం నేను మోడీకి వారసుడిని కాదు, ప్రధానిగా పోటీలో లేను అంటున్నారు.కానీ రాజకీయాల్లో అనుకోనివే జరుగుతాయి. ఆ విధంగా ఆలోచిస్తే మాత్రం యోగీ ఏ విధంగా యూపీ సీఎం అయ్యారో అదే విధంగా ఆయన ఈ దేశానికి ఏదో నాటికి ప్రధాని అవుతారని అంటున్నారు. ఇక ఆయన కూడా సుదీర్ఘ కాలం మోడీ మాదిరిగానే ప్రధాని పీఠం మీద ఉంటారని చెబుతున్నారు. ఎందుకంటే రాజకీయంగా చూస్తే ఆయన చాలా చిన్న వయసులో ఉన్నారు కాబట్టి.ఇక జాతీయ స్థాయిలో బీజేపీలో చూసుకుంటే మోడీకి వారసుడిగా అమిత్ షా ఉంటారని అంటున్నారు. ఆయనే నంబర్ టూ గా ప్రభుత్వంలో పార్టీలో ఉన్నారు. అయితే యోగీ అవకాశాలను కొట్టిపారేయలేరు అని అంటున్నారు. ఇలాంటి చర్చల మధ్యనే యోగీ మాట్లాడిన మాటలు సంచలనం రేపుతున్నాయి.

# సమిష్టిగా రాణించిన భారత బౌలర్లు.. న్యూజిలాండ్ డీసెంట్ టోటల్



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా న్యూజిలాండ్ తో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్ పర్వాలేదనిపించింది. భారత స్పిన్నర్లు చెలరేగినా డారిల్ మిచెల్, బ్రేస్ వెల్ అద్భుతంగా రాణించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 251 పరుగుల మోస్తరు స్కోర్ చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ 101 బంతుల్లో 63 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. బ్రేస్ వెల్ 51 పరుగులు చేసి చివర్లో మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. జడేజా, షమీలకు ఒక వికెట్ దక్కింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న న్యూజిలాండ్ కు ఓపెనర్లు విల్ యంగ్, రచీన్ రవీంద్ర తొలి వికెట్ కు 57 పరుగులు జోడించి సూపర్ స్టార్ట్ ఇచ్చారు. ఈ టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న వరుణ్ చక్రవర్తి విల్ యంగ్ (15) ను ఔట్ చేసి భారత్ కు బ్రేక్ ఇచ్చాడు. ఇక్కడ నుంచి కివీస్ ఇన్నింగ్స్ పూర్తిగా డౌన్ అయిపోయింది. కుల్దీప్ యాదవ్ స్వల్ప వ్యవధిలో రచీన్ రవీంద్ర, విలియంసన్ లను ఔట్ చేసి న్యూజిలాండ్ కష్టాల్లో పడేశాడు. అద్భుత బంతితో ఊపు మీదున్న రచీన్ రవీంద్ర(37)ను బౌల్డ్ చేసి బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. ఇదే ఊపులో స్టార్ బ్యాటర్ విలియంసన్ వికెట్ తీసి కివీస్ ను చావు దెబ్బ కొట్టాడు. విలియంసన్ వికెట్ తో న్యూజిలాండ్ పూర్తిగా ఆత్మ రక్షణలోకి వెళ్ళిపోయింది. లాతమ్, మిచెల్ వికెట్ కు ప్రాధాన్యత ఇవ్వడంతో పరుగులు రావడం కష్టంగా మారింది. క్రీజ్ లో ఉన్నంత సేపు పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన లాతమ్ 18 పరుగులు చేసి జడేజా బౌలింగ్ లో పెవిలియన్ చేరాడు. ఈ దశలో మిచెల్ కు జత కలిసిన ఫిలిప్స్ భారత బౌలర్లను సమర్ధవంతంగా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించారు. అయితే వరుణ్ చక్రవర్తి 34 పరుగులు చేసిన ఫిలిప్స్ ను ఒక చక్కటి బంతికి పెవిలియన్ కు చేర్చాడు. దీంతో న్యూజిలాండ్ ఐదో వికెట్ ను కోల్పోయింది. ఒక ఎండ్ లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్ లో మిచెల్ ఓపిగ్గా ఆడుతూ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మిచెల్ ఔటైన తర్వాత బ్రేస్ వెల్ చివర్లో కొన్ని మెరుపులు మెరిపించాడు. 40 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 53 పరుగులు చేసి కివీస్ కు డీసెంట్ టోటల్ అందించాడు.

# ఫైనల్ మ్యాచ్‌కు నో ఛాన్స్.. కన్నీళ్లు పెట్టుకున్న కివీస్ ఫాస్ట్ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ గ్రాండ్ గా ప్రారంభమైంది. దుబాయ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. పిచ్ మొదట బ్యాటింగ్ కు అనుకూలిస్తుందని కివీస్ కెప్టెన్ సాంట్నర్ చెప్పాడు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఒక మార్పుతో బరిలోకి దిగింది. గాయం కారణంగా మ్యాట్ హెన్రీ ఫైనల్ కు మ్యాచ్ కు దూరమయ్యాడు. ఫైనల్ సమయానికి పూర్తి ఫిట్ నెస్ సాధిస్తాడనుకున్నా అది సాధ్యపడలేదు. దీంతో హెన్రీ స్థానంలో నాథన్ స్మిత్ తుది జట్టులోకి వచ్చాడు. ఫైనల్ లో ఆడలేకపోయినందుకు హెన్రీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. మ్యాచ్ కు ముందు కన్నీళ్లు పెట్టుకున్నాడు. న్యూజిలాండ్ హెడ్ కోచ్ అతన్ని ఓదారుస్తున్నారు. ఈ ఎమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో మాట్ హెన్రీ నాలుగు మ్యాచ్‌ల్లో 16.70 యావరేజ్ తో 10 వికెట్లు పడగొట్టి టోర్నీ టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో సత్తా చాటాడు. ఫైనల్లో భారత్ పై అద్భుత రికార్డ్ ఉన్న హెన్రీ లేకపోవడం న్యూజిలాండ్ మైనస్ గా మారింది. లాహెూర్ వేదికగా బుధవారం(మార్చి 5) సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్లో హెన్రీ గాయపడ్డాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను క్యాచ్ పట్టడానికి డైవ్ చేసిన ఈ కివీస్ పేసర్ భుజానికి గాయమైంది. కాసేపు గ్రౌండ్ లో ఇబ్బందిపడ్డారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ప్రస్తుతం న్యూజిలాండ్ 25 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. క్రీజ్ లో డారిల్ మిచెల్ (25), గ్లెన్ ఫిలిప్స్ (3) ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. వరుణ్ చక్రవర్తి, జడేజాలకు తలో వికెట్ లభించింది.

# కోహ్లి ఖాతాలో మరో రికార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతున్న సమయంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఇది కోహ్లీ ఆడుతున్న వరుసగా మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అంతేకాకుండా 550 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రెండవ భారత ఆటగాడిగా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు) మాత్రమే అతని కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.

2013లో రిటైర్ అయిన సచిన్ టెండూల్కర్ 200 టెస్టులు, 463 వన్డేలు, ఒక టీ20 ఆడాడు. కోహ్లీ ఇప్పటివరకు 123 టెస్టులు, 302 వన్డేలు, 125 టీ20లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫైనల్‌కు ముందు నాలుగు మ్యాచ్‌లలో ఒక సెంచరీతో సహా 217 పరుగులు చేశాడు. వన్డేల్లో కోహ్లీ ఇప్పటివరకు 58.11 సగటుతో 14,180 పరుగులు చేశాడు. అంతేకాకుండా 51 సెంచరీలు సాధించి తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాడు. ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ కోహ్లీని 50 ఓవర్ల ఫార్మాట్‌కు తిరుగులేని రాజుగా అభివర్ణించాడు. కోహ్లీ తన ఆటను మెరుగుపరచడానికి ప్రయత్నించాడని, దాని వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నాడని చెప్పాడు. అయితే ఇప్పుడు అతను తన సహజమైన ఆటను ఆడుతున్నాడని, సింగిల్స్ తీస్తూ, బంతిని అనవరంగా గాల్లోకి లేపకుండా, అవసరమైతేనే భారీ షాట్లు కొడుతున్నాడని అన్నాడు.

కోహ్లీ తన ఆటలో ఎల్లప్పుడూ శక్తిని చూపిస్తూ, ప్రతి బంతిని ఆడుతూ క్రీజులో నిలదొక్కుకుంటాడని రవిశాస్త్రి కొనియాడాడు.

# సాయి పల్లవి ఎప్పుడు కనిపిస్తుంది..?



కృతి శెట్టి గ్లామర్ లుక్స్





తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

కథలను ఎంపిక చేసుకోవడమే కాదు వాటిలో తన అభినయంతో అలరిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది సహజ నటి సాయి పల్లవి. మలయాళ ప్రేమమ్ తో అదరగొట్టిన అమ్మడు తెలుగులో ఫిదా అంటూ మొదలు పెట్టి లేటెస్ట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ లెక్క వేరే అనేలా క్రేజ్ తెచ్చుకుంది. ప్రతి సినిమాలో తన పాత్రతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తుంది అమ్మడు. ఐతే తండేల్ తో సూపర్ హిట్ అందుకున్న సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఏం చేస్తుందో అని ఆడియన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తుంది. అక్కడ ఏక్ దిన్, రామాయణం కథలతో అలరించబోతుంది. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక తప్పకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా బిజీ అవుతుందని చెప్పొచ్చు. ఇక సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మళ్లీ ఇప్పుడప్పుడే చూడటం కష్టమని అనిపిస్తుంది. ఎందుకంటే ఆమెకు నచ్చే కథలు రావట్లేదని టాక్. సాయి పల్లవి ని ఊహించుకుని కథలు రాసే రేంజ్ కి ఆమె వెళ్లినా కొన్ని కథలు విన్నా కూడా అవి అంతగా ప్రభావం చూపించట్లేదని చెప్పి నో చెప్పేసిందట. అందుకే సాయి పల్లవి ఓకే చెప్పింది అంటే సినిమా సూపర్ హిట్ అన్నట్టే ఫిక్స్ అవ్వొచ్చు. ఇదిలా ఉంటే నితిన్ హీరోగా బలగం వేణు డైరెక్షన్ లో నెక్స్ట్ ఎల్లమ్మ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ లో సాయి పల్లవిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దిల్ రాజు సినిమా కాబట్టి సాయి పల్లవి నో చెప్పే ఛాన్స్ లేదు. సో ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉండగా నెక్స్ట్ ఇయర్ సాయి పల్లవిని తెర మీద చూసే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ సాయి పల్లవి ఆ సినిమా చేయకపోతే మాత్రం ఆమెను తెలుగు తెర మీద మరింత లేట్ గా చూసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. నితిన్ తో సాయి పల్లవి ఇదివరకు కూడా ఈ కాంబో చేయాల్సింది కానీ కుదరలేదు. మరి ఎల్లమ్మకు సాయి పల్లవి సైన్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో తప్ప సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఎక్కడ కమిట్ అవ్వలేదు. మరి అమ్మడు ప్లానింగ్ ఎలా చేస్తుందో కానీ అమ్మడి ఫ్యాన్స్ మాత్రం సాయి పల్లవి ఎంత త్వరగా సినిమా చేస్తే అంత త్వరగా చూసేయాలని ఆసక్తిగా ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com